





TE TL/26/A2635

వాస్తవాలు పలుకు DD9

# వార్త

తెలుగు దినపత్రిక








హైదరాబాద్ | సంపుటి : 03 | సంచిక:85 | 07-08-2026 శుక్రవారం | పేజీలు: 08 | వెల 3/-


# అధికారులపై సీఎం ప్రత్యేక నిఘా..?

- అవినీతి ఆరోపణలపై విజిలెన్స్ నివేదికలపై దృష్టి
- శాఖల వారీగా సమీక్షలకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం
- ఉన్నతాధికారుల బాధ్యతలపైనా చర్యలు ఉండొచ్చన్న చర్చ
- సచివాలయంలో ఆసక్తికర చర్చలకు దారితీసిన పరిణామాలు



**హైదరాబాద్, ఆగస్టు 6:**

తెలంగాణ ప్రభుత్వంలోని కీలక శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికార వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇటీవల పలు శాఖలకు చెందిన ఉన్నతాధికారులు అవినీతి నిరోధక శాఖ దర్యాప్తులో చిక్కడం, వారి వద్ద భారీ ఆస్తులు వెలుగుచూడడం వంటి పరిణామాల నేపథ్యంలో వివిధ శాఖల్లో చోటుచేసుకున్న అక్రమాలపై విజిలెన్స్ నివేదికలను సీఎం పరిశీలిస్తున్నట్లు సమాచారం. వివిధ ప్రభుత్వ శాఖల్లో టెండర్లు, పనుల కేటాయింపులు, కొనుగోళ్లు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన అంశాలపై విజిలెన్స్ విభాగం సమగ్ర నివేదికలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఏ శాఖలో ఎలాంటి నిబంధనల ఉల్లంఘనలు జరిగాయి, ఎక్కడ అవినీతి ఆరోపణలు ఉన్నాయి అనే వివరాలను శాఖల వారీగా సమీక్షించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్న చర్చ సాగుతోంది. చిన్న స్థాయి అధికారులకే పరిమితం కాకుండా నిర్ణయాలు తీసుకున్న ఉన్నతాధికారుల బాధ్యతలను కూడా పరిశీలించే అవకాశముందని సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వం మొగ్గు చూపవచ్చని అధికార వర్గాలు భావిస్తున్నాయి.


మిగతా 2వ పేజీలో..




## 20 నెలల్లో 150 జీసీసీలు.. 1.5 లక్షల ఉద్యోగాలు

- జేఎల్ఎల్ జీసీసీ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, ఆగస్టు 6 :**

రాష్ట్రంలో గత 20 నెలల కాలంలో కొత్తగా ఏర్పాటైన 150 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీలు) ద్వారా 1.5 లక్షల మందికి ఉపాధి లభించిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు


మిగతా 2వ పేజీలో..





7


## ఆచార్య జయశంకర్‌కు ఘన నివాళి

- తెలంగాణ సాధనకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు: సీపీ అంబర్ కిషోర్ ఝా

## గోదావరి ప్రాజెక్టులకు సమాధి




2


- ఏపి డైరెక్షన్‌లో నడుస్తున్న జీఆర్ఎంబీ
- తెలంగాణకు జై అనని రేవంత్ సీఎంగా ఉన్నారు
- మాజీ మంత్రి హరీష్ రావు
- జయశంకర్‌కు నివాళులు

## లీగల్ నోటీసులకు భయపడను

- హరీశ్ రావు క్షుద్ర పూజలపై వివరణ ఇవ్వాలని డిమాండ్
- సీఎంతో తనకు ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం
- సమన్వయ కమిటీలో బహిరంగంగానే చర్చలు జరిగాయని వ్యాఖ్య
- ఆధారాలు ఉంటే ఆడియోలు, వీడియోలు బయటపెట్టాలని సవాల్



**హైదరాబాద్, ఆగస్టు 6:**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు పంపిన లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. తన వ్యాఖ్యల్లో ఎలాంటి అసత్యం లేదని, అవసరమైతే న్యాయస్థానంలోనే అన్ని విషయాలకు సమాధానం ఇస్తానని అన్నారు. హరీశ్ రావు క్షుద్ర పూజలకు సంబంధించిన ఆరోపణలపై ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని మరోసారి డిమాండ్ చేశారు. గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, హరీశ్ రావును వ్యక్తిగతంగా కించపరచలేదని, తప్పుడు ప్రచారం కూడా చేయలేదని చెప్పారు. ఆయన సందర్శించిన ఆలయాలు క్షుద్ర పూజలకు ప్రసిద్ధి చెందినవని ప్రచారం ఉన్న నేపథ్యంలో, ఆ ఆలయాలకు ఎందుకు వెళ్లారో స్వయంగా


మిగతా 2వ పేజీలో..


## ఆగస్టు 15 నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ


2


- 1.05 కోట్ల ల్యామినేటెడ్ కార్డులను అందజేయనున్న ప్రభుత్వం
- సంగారెడ్డిలో సీఎం చేతుల మీదుగా ప్రారంభం.. 119 నియోజకవర్గాల్లో ఒకేసారి పంపిణీ
- పర్యవేక్షణ బాధ్యతలు ఆర్డీవోలకు అప్పగింత




## నకిలీ ఎన్‌వోసిలపై కొనసాగుతున్న విచారణ

- మరో 48 కాలేజీల చిట్టాను అందచేసిన హైడ్రా
- కాలేజీలపై క్రిమినల్ చర్యలు తీసుకునే అవకాశం


2





## సింగరేణి గనుల్లోకి అత్యాధునిక సాంకేతికత

- కొత్త బ్లాకుల అభివృద్ధి, గనుల్లో భద్రతే లక్ష్యంగా కసరత్తు
- కేటర్‌పిల్లర్, కొమాట్సు సందర్శించిన డిప్యూటీ సీఎం, సింగరేణి అధికారులు


2




## జోనల్ కమిషనరేట్ ముందరే జోరుగా అక్రమ నిర్మాణాలు

- అక్రమార్కులకు అడ్డాగా శేరీలింగం పల్లి సర్కిల్
- అనుమతులు లేకుండా భారీషెడ్డులు,బహుళ అంతస్తుల భవనాలు
- సెట్ బ్యాక్స్ ఊసేలేదు,ఫైర్ సేఫ్టీ అనుమతుల జాడేలేదు
- రెసిడెన్షియల్ పేరిట కమర్షియల్ కాంప్లెక్స్ లు
- అక్రమార్కులకు అండగా టౌన్ ప్లానింగ్ అధికారులు
- ఇక్కడ ముడుపులు ఇస్తే అక్రమమైనా సక్రమమే
- సాక్ష్యాలుగా మారిన అక్రమ నిర్మాణాలు
- అందుకే కదా బహిరంగా నిర్మాణాలు జరిపిన అడిగేవారే లేరు


2






శేరిలింగంపల్లి జోనల్ కమిషనరేట్ ఎదురుగా జోరుగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయి జోనల్ కమిషనర్ భయటకి వస్తే దర్శనమిచ్చే జోనల్ కమిషనరేట్ కార్యాలయం ముందున్న సుదర్శన్ నగర్ కాలనీ,మారుతి నగర్,కొండాపూర్ ప్రధాన రహదారిల వెంబడే అక్రమ నిర్మాణాలు ఆకాశాన్నంటుతున్నాయి.జోనల్ అధికారి నిరంతరం పర్యవేక్షణ ఉండే ఈ ప్రాంతంలో అక్రమార్కులు అక్రమ నిర్మాణాలు జరుపుతుకుంటూ జోనల్ అధికారికె సవాలు విసురుతున్నారు. అక్రమాలకు అడ్డాగా,అడ్డగోలు నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయింది శేరిలింగంపల్లి సర్కిల్. ఇక్కడ జరుగుతున్న అడ్డదారి వ్యవహారాల వెనుక అవినీతిపరులైన అధికారులే సూత్రధారులు కావడంతో అక్రమార్కులు కన్ను మిన్ను కానరాకుండా వ్యవహరిస్తున్నారు. మామూళ్లు ముట్టజెప్పి దొడ్డిదారి వ్యవహారాలను దొడ్డి దారి వ్యవహారాలను చక్కబెట్టుకుంటూ అవినీతి అధికారుల జేబులు నింపుతున్న అక్రమార్కులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అడిగే వారి లేకుండా పోయారు. శేర్లింగంపల్లి సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాల తంతును పరిశీలిస్తే అక్కడ సాగుతున్న అడ్డగోలు దందాలు వెలుగులోకి వస్తాయి.

డిడి9 వార్త స్పెషల్ ఇన్వెస్టిగేషన్ విభాగం, హైదరాబాద్:

# గోదావరి ప్రాజెక్టులకు సమాధి

**మొదటిపేజీ తరువాయి**

జయశంకర్ సార్ ఆరాటం వల్లే అని చెప్పారు. గోదావరిలో 380 టిఎంసిల నీళ్లు కేసీఆర్ నాయకత్వంలో హక్కుగా సాధించామని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమం ముఖ్యంగా నీళ్ల కోసమే వచ్చిందని గుర్తు చేసిన హరీష్ రావు, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా ప్రాజెక్టులకు సంబంధించి ఒక్క అనుమతి కూడా తీసుకురాలేకపోయిందని దుయ్యబట్టారు. గతంలో 18 సార్లు జీఆర్ఎంబీ సమావేశాలు జరిగినప్పుడు ఏపీ ప్రభుత్వం తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకించినా ఆనాడు తెలంగాణ ప్రభుత్వం వాటిని తిప్పికొట్టి అన్ని అనుమతులు సాధించిందన్నారు. కానీ నేడు చరిత్రలో తొలిసారిగా గతంలో అనుమతులు వచ్చిన ప్రాజెక్టులను కూడా రద్దు చేసి రివ్యూ చేయాలనే అంశాన్ని జీఆర్ఎంబీ అజెండాలో చేర్చడం శోచనీయమన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రాజెక్టులు, నీళ్లపై కనీస సోయి లేదని, ఇప్పటికైనా కళ్లు తెరిచి జీఆర్ఎంబీ అజెండాను మార్చాలని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆ సమావేశాన్ని తక్షణమే బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోలేకపోతోందని ప్రశ్నించారు. సమ్మక్క సారక్క ప్రాజెక్ట్‌కు హైడ్రాలజీ క్లియరెన్స్ వచ్చాక ప్రభుత్వం ఎందుకు వదులుకుంటుందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. శాఖ స్టేజ్ 2కు సమ్మక్క సారక్క నీళ్లు అవసరమన్నారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును నిర్మించే విషయంలో ఏపీ సర్కార్‌తో తెలంగాణ సర్కార్ లోపాయికారి ఒప్పందం చేసుకుందని హరీశ్ రావు ఆరోపించారు. గోదావరి, బనకచర్ల ప్రాజెక్టుల నిర్మాణంలో తెలంగాణ ఏపీ ప్రభుత్వంతో లోపాయికారీ ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. ప్రభుత్వం కోర్టులలో వేసిన పిటిషన్ల నిర్వహణ రాక అట్టర్ ప్లాప్ అయిందని, కనీసం రిట్ పిటిషన్ వేయడం కూడా ఈ ప్రభుత్వానికి రావడం లేదని ఎద్దేవా చేశారు.

# లీగల్ నోటీసులకు భయపడను: మహేష్ కుమార్ గౌడ్

**మొదటిపేజీ తరువాయి**

వెల్లడించాలని కోరారు. రాష్ట్రానికి ఎవరు మేలు చేశారో, ఎవరు నష్టం కలిగించారో ప్రజలే ఎన్నికల్లో తీర్పు ఇచ్చారని వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ సమన్వయ కమిటీ సమావేశంపై వస్తున్న ప్రచారాన్ని కూడా ఆయన ఖండించారు. ప్రభుత్వ పథకాల అమలుపై సభ్యులందరూ స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు వెల్లడించారని, ప్రతి అంశాన్ని ముఖ్యమంత్రి కమిటీ ముందు వివరించాల్సిన అవసరం లేదని అన్నారు. పార్టీ, ప్రభుత్వం ఒకే దిశగా పనిచేస్తున్నాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తనకు పూర్తి సఖ్యత ఉందని స్పష్టం చేశారు. తనకు, ముఖ్యమంత్రికి మధ్య విభేదాలున్నాయనే ప్రచారాన్ని మహేష్ కుమార్ గౌడ్ కొట్టిపారేశారు. తాము తరచూ ఫోన్‌లో మాట్లాడుకుంటామని, పార్టీకి సంబంధించిన అంశాలను ముఖాముఖిగానే చర్చించుకుంటామని తెలిపారు. తనపై ఆడియోలు, వీడియోలు ఉన్నాయని ప్రచారం చేస్తున్నవారు నిజంగా ఆధారాలు ఉంటే వాటిని బయటపెట్టాలని సవాల్ విసిరారు. బీజేపీ నేతల విమర్శలపైనా ఆయన స్పందించారు. వ్యక్తిగత విమర్శలతో రాజకీయాలు చేయడం సరికాదని, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రాధాన్యమని అన్నారు. నాయకత్వాన్ని వ్యక్తిగత అంశాలతో కాకుండా పనితీరుతో అంచనా వేయాలని వ్యాఖ్యానించారు.

# ఆగస్టు 15 నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**హైదరాబాద్, ఆగస్టు 6:**

తెలంగాణలో కొత్త ప్రజా పంపిణీ వ్యవస్థ రేషన్ కార్డుల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. స్వాతంత్ర్య దినోత్సవమైన ఆగస్టు 15న రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. అర్హులైన కుటుంబాలకు ఆహార భద్రతను మరింత విస్తరించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1.05 కోట్ల కొత్త ల్యామినేటెడ్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. సంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, అదే సమయంలో రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో కార్డుల పంపిణీ చేపట్టనున్నారు.

ఆగస్టు 15న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను అందజేయనున్నారు.

పంపిణీ కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి నియోజకవర్గంలో పర్యవేక్షణ బాధ్యతలను ఆర్డీవోలకు అప్పగించారు. పంపిణీ కేంద్రాల వద్ద తాగునీరు, ఇతర మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశించింది. కార్యక్రమం పూర్తయిన అనంతరం నియోజకవర్గాల వారీగా పంపిణీ వివరాలతో సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు.




# నకిలీ ఎన్‌వోసీలపై కొనసాగుతున్న విచారణ

**హైదరాబాద్, ఆగస్ట్ 6:**

ఇంటర్ కాలేజీల నకిలీ ఫైర్ ఎన్‌ఓసీల వ్యవహారంలో పోలీసుల విచారణ కొనసాగుతోంది. మరో 48 కాలేజీల చిట్టాను హైడ్రా అధికారులు పోలీసులకు అందజేశారు. విచారణలో భాగంగా ఒకే తరహాలో నకిలీ ఎన్‌ఓసీలు తయారు చేసినట్లు గుర్తించారు. దాదాపు 56 కాలేజీలు నకిలీ ఎన్‌ఓసీలు సమర్పించినట్లు గుర్తించిన హైడ్రా.. మరో 176 కాలేజీలపై విచారణ జరుపుతోంది. ఐదు అంతస్తులలోపు ఉన్న భవనాల అనుమతుల కోసం ఫైర ఎన్‌ఓసీలను హైడ్రా ఇస్తుంది. ఆఫ్‌లైన్‌లో ఎన్‌ఓసీలు మంజూరు చేస్తున్న నేపథ్యంలో కాలేజీ యాజమాన్యాలు అక్రమాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఎన్‌ఓసీల కోసం హైడ్రాకు దరఖాస్తు చేయకుండానే నకిలీలు సృష్టించి ఇంటర్ బోర్డుకు కాలేజీలు సమర్పించినట్లు విచారణలో వెల్లడైంది. ఒక్కొక్క యూనివర్సిటీకి రూ.6 లక్షల నుంచి రూ.10 లక్షలను కాలేజీ యాజమాన్యాలు ఖర్చుపెట్టినట్లు తెలుస్తోంది. ఎన్‌వోసీల కోసం జీహెచ్ఎంసీ, హైడ్రా, ఫైర్ మాజీ డీజీల సంతకాలను ఫోర్జరీ చేసినట్లు గుర్తించారు. ఆయా కళాశాలల యాజమాన్యాలను అదుపులోకి తీసుకుని పూర్తి స్థాయిలో విచారణ జరిపితే అసలు వాస్తవాలు బయటపడతాయని పోలీసులు భావిస్తున్నారు. హైడ్రా నివేదిక, పోలీసుల విచారణలో బయటపడ్డ అంశాలను ఆధారంగా చేసుకుని కాలేజీ యజమాన్యాలపై క్రిమినల్ చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# జోనల్ కమిషనరేట్ ముందరే జోరుగా అక్రమ నిర్మాణాలు







**డిడి9 వార్త స్పెషల్ ఇన్వెస్టిగేషన్ విభాగం, హైదరాబాద్:**

శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని సుదర్శన్ నగర్ కాలనీ,మారుతి నగర్,కొండాపూర్ లలో అడ్డు అదుపు లేకుండా సాగుతున్న అక్రమ నిర్మాణాలు అధికారుల పనితీరుకు సవాలుగా మారతున్నాయి.అక్రమ నిర్మాణ దారులకు అడ్డాగా మారిన ఈ ప్రాంతంలో దొడ్డిదారి వ్యవహారాలకు అడ్డుకట్ట వేసే వారే లేకుండా పోయారు తప్పుడు మార్గంలో సాగుతున్న నిర్మాణాల తంతును చూసి చూడనట్లుగా వదిలేసేలా అవినీతి అధికారుల జేబులు నింపుతుండడంతో ఇక్కడ అక్రమార్కులకు ఇష్టారాజ్యంగా అన్ని సాగుతున్నాయి కేవలం అవినీతి పరులైన అధికారుల కారణంగా నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు యథేచ్ఛగా సాగిపోతున్నాయి.సుదర్శన్ నగర్ కాలనీ నుండి కొండాపూర్ వెళ్లే మార్గంలో సిగ్నల్ దాటగానే ప్రధాన రహదారి వెంబడే "రోడ్ నంబర్ 3 (ఏ)"ప్రారంభంలో భారీ షెడ్డు నిర్మాణం అనుమతులు లేకుండా జరుపుతున్నారు,అదే రోడ్డులో 6B ప్రారంభంలో రెండు భవనాలను కలిపి ఐదు అంతస్తుల పైన అక్రమ నిర్మాణాలు జరుపుతున్నారు అలాగే రోడ్ నంబర్ 7A ప్రారంభంలో నరేష్ కిరాణా ఎదురుగా సెట్బాక్స్ లేకుండా ఫైర్ అనుమతులు లేకుండా ఐదు అంతస్తుల పైన నిర్మాణాలు జరుపుతుండడం విశేషం అలాగే సూర్యాపేట నుండి చందానగర్ కొత్తగ వేస్తున్న అరబిందో రోడ్డు మార్గంలో హాల్మార్క్ ఆల్టస్ ఎదురుగా నిబంధనలు గాలికి వదిలేసి అక్రమంగా భవనాలు షెడ్డు లు నిర్మిస్తున్నారు.అలాగే మారుతి నగర్ లో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి.బిగ్ బాస్కెట్ ఇవతల వైపు నాలుగు ఐదు అక్రమ కట్టడాలు టీ వనం వెనుక వైపు అక్రమ నిర్మాణాలు ఐదు ఆరు అంతస్తుల పైననే నిర్మాణాలు జరుపుతున్నారు అలాగే పిండి వంటలు ఎదురుగా వెనుక వైపు సైతం అక్రమ నిర్మాణాలు అధికంగా జరుగుతున్నాయి. కొండాపూర్‌లోని రాజరాజేశ్వరి కాలనీ, పోలీస్ కాలనీ రోడ్, పార్క్ అవెన్యూ కాలనీ, శ్రీరామ్ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రస్తుతం అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. గోదావరి మెస్ కు వెళ్లే రహదారి ప్రారంభంలో కుడి వైపున ఆకుపచ్చ బట్ట కట్టి నిర్మిస్తున్న భారీ భవనం ఆరు అంతస్తులకు పైగా నిర్మాణం కొనసాగుతోంది . నవ్య జ్యువెల్ సమీపంలో, శ్రీ దత్త నిలయం 4565/4F పక్కన, పార్క్ అవెన్యూ కాలనీ ఎదురుగా, లక్ష్మీ నివాస్ ఎదురుగా, ఆరంభం హోటల్ పక్కన, ఫిట్నెస్ స్టూడియో పక్కన కూడా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు సాగుతున్నాయి.కేవలం మామూళ్లని ముట్టజెప్పి అవినీతి అధికారుల నోరు మూపించినా నిర్మాణ దారులు 150 గజాల స్థలంలో సెల్లార్లతో పాటు నాలుగు అంతస్తుల భవనం పెంట్హౌస్,భారీ షెడ్డు లు నిర్మిస్తుంటే కనీసం పట్టింపులేనట్లుగా వ్యవహరించడం చూస్తే అధికారులకు భారీగానే ముడుపులు ముట్టాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.నిర్మాణదారులతో టౌన్ ప్లానింగ్ అధికారుల కుమ్మక్కు కావడం వల్లే అడ్డగోలు నిర్మాణాలకు అడ్డు అదుపులేకుండా పోతుంది కళ్లముందే అక్రమ కట్టడాలు విచ్చలవిడిగా సాగుతున్నయానే విషయం తెలుస్తున్న తెలియనట్లుగా అధికారులు వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది.నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో సాగుతున్న అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు సైతం కన్నేయకపోవడం అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి.

**స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఎక్కడ**

అక్రమ నిర్మాణాలను తొలిగించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఎక్కడ అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు అనుమతులు లేకుండా భారీ షెడ్డు అక్రమ నిర్మాణాలను తొలిగించాలని స్థానికులు కోరుతున్నారు

# 20 నెలల్లో 150 జీసీసీలు.. 1.5 లక్షల ఉద్యోగాలు

**మొదటిపేజీ తరువాయి**

వెల్లడించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్టులో జేఎల్ఎల్ సంస్థ ఏర్పాటు చేసిన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులకు అనువైన ప్రాంతాలను గుర్తించి సిఫారసు చేసే సంస్థగా జేఎల్ఎల్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అలాంటి సంస్థ హైదరాబాద్‌ను తన జీసీసీ కేంద్రంగా ఎంచుకోవడం మన రాష్ట్ర సామర్థ్యానికి నిదర్శనమని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా సంప్రదాయ ఐటీ కార్యకలాపాలు మార్పులకు లోనవుతున్న తరుణంలో ఇన్నోవేషన్ ఆధారిత జీసీసీలు భవిష్యత్తు ఉపాధికి ప్రధాన కేంద్రాలుగా అవతరిస్తున్నాయని చెప్పారు. కృత్రిమ మేధ(ఏఐ), ఆటోమేషన్ ప్రభావంతో సాంకేతిక రంగంలో మార్పులు వచ్చినా జీసీసీల ప్రాధాన్యం ఏమాత్రం తగ్గలేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో జీసీసీల వేగవంతమైన విస్తరణకు అత్యుత్తమ మౌలిక వసతులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, పరిశ్రమలకు అనుకూలమైన ప్రభుత్వ విధానాలు ప్రధాన కారణాలన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధిలో ఔటర్ రింగ్ రోడ్ ఎంత కీలక పాత్ర పోషించిందో ఇప్పుడు రీజినల్ రింగ్ రోడ్, ఏఐ సిటీ, భారత్ ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టులు భవిష్యత్ పెట్టుబడులకు బలమైన పునాది వేస్తున్నాయని చెప్పారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ, ఏఐ, డీప్‌టెక్, అధునాతన సాంకేతిక రంగాలకు అవసరమైన మానవ వనరులను రాష్ట్రం సిద్ధం చేస్తోందన్నారు.



**హైదరాబాద్‌కు 16% జాతీయ వాటా**

2024 నుంచి 2026 మధ్య దేశవ్యాప్తంగా జీసీసీల కార్యాలయ లీజింగ్‌లో హైదరాబాద్ వాటా 16 శాతంగా నమోదైందని మంత్రి తెలిపారు. అదే సమయంలో నగరంలో జరిగిన మొత్తం కార్యాలయ లీజింగ్‌లో జీసీసీల వాటా 42 శాతానికి చేరుకోవడం హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థలో వాటికి పెరుగుతున్న ప్రాధాన్యాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ఆరోగ్య సంరక్షణ, బయోటెక్నాలజీ, సెమీకండక్టర్ రంగాలకు చెందిన జీసీసీల ఏర్పాటులోనూ హైదరాబాద్ తొలి ఎంపికగా నిలుస్తోందని చెప్పారు. దీంతో ఐటీ కేంద్రంగా మాత్రమే కాక అత్యాధునిక సాంకేతిక రంగాల్లోనూ ప్రపంచస్థాయి ఆవిష్కరణలకు వేదికగా నగరం ఎదుగుతోందన్నారు.

**1,600 మందికి ఉద్యోగాలు**

జేఎల్ఎల్ ఏర్పాటు చేసిన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభిస్తే వచ్చే రెండేళ్లలో సుమారు 1,600 మందికి ఉపాధి లభించనుంది. ఫైనాన్స్, మానవ వనరులు, ప్రాజెక్టు నిర్వహణ, లీజ్ అడ్మినిస్ట్రేషన్, అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్, టెక్నాలజీ ఆధారిత సేవలను ప్రపంచవ్యాప్తంగా జేఎల్ఎల్ కార్యకలాపాలకు ఈ కేంద్రం సేవలను అందిస్తుంది. కార్యక్రమంలో జేఎల్ఎల్ ఇండియా సీఈవో రాధా ధిర్, హైదరాబాద్ సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ పట్నాయక్, గ్లోబల్ సర్వీస్ సెంటర్ హెడ్ ధీరజ్ పోప్లీ, ఐటీ శాఖ సలహాదారు సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులపై ప్రత్యేక నిఘా..?

**మొదటిపేజీ తరువాయి**

ఇటీవల నిర్వహించిన ఒక శాఖ సమీక్షలో ప్రతిపాదిత పనుల వ్యయంపై అధికారులు ఇచ్చిన వివరాలను సీఎం ప్రశ్నించినట్లు సమాచారం. గతంలో జరిగిన వ్యయాలు, కాంట్రాక్టుల వివరాలపై తన వద్ద సమాచారం ఉందని పేర్కొనడంతో సమావేశంలో పాల్గొన్న అధికారులు ఆశ్చర్యానికి గురైనట్లు ప్రచారం జరుగుతోంది.

మరో శాఖ సమీక్షలో కూడా సంబంధిత ప్రతిపాదనలపై పూర్తి వివరాలు ముందుంచి అధికారులను సీఎం వివరణ కోరినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. దీంతో శాఖల పనితీరుపై ప్రభుత్వం మరింత లోతైన పర్యవేక్షణ చేపడుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

అయితే ఈ వ్యవహారానికి సంబంధించి ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ విజిలెన్స్ నివేదికల ఆధారంగా శాఖల పనితీరును సమీక్షించే ప్రక్రియ కొనసాగుతోందన్న ప్రచారం సచివాలయంలో విస్తృత చర్చకు దారితీస్తోంది. భవిష్యత్‌లో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

# సింగరేణి గనుల్లోకి అత్యాధునిక సాంకేతికత

**మొదటిపేజీ తరువాయి**

సందర్శించింది. అక్కడ స్వయంచాలిత(అటానమస్), రిమోట్ కంట్రోల్ ద్వారా పనిచేసే భారీ మైనింగ్ యంత్రాల పనితీరును ప్రత్యక్షంగా వీక్షించింది. ఓసీల్లో ఉపయోగించే భారీ యంత్రాల విడిభాగాలు, ఆపరేటర్ల శిక్షణ విధానాలు, భద్రతా వ్యవస్థల పనితీరు గురించి సాంకేతిక నిపుణులతో అధికారులు లోతైన చర్చలు జరిపారు. ముఖ్యంగా ప్రమాదకరమైన ప్రాంతాల్లో మనుషులు నేరుగా పనిచేసే విధానం తగ్గించేందుకు ఉపయోగపడే 'టెలిరిమోట్ ఆపరేషన్ టెక్నాలజీ'పై ప్రతినిధి బృందం ప్రత్యేక దృష్టి సారించింది. అనంతరం టెక్సాస్ రాష్ట్రం డల్లాస్ సమీపంలోని లాంగ్‌వ్యూలో ఉన్న కొమాట్సు మైనింగ్ కార్పొరేషన్ ఫెసిలిటీని కూడా బృందం సందర్శించింది. అక్కడ భారీ మైనింగ్ యంత్రాల తయారీ, అసెంబ్లింగ్ ప్రక్రియలను పరిశీలించింది. సింగరేణిలో యంత్రాల నిర్వహణ ఖర్చులు, డౌన్ టైమ్ తగ్గించడమే లక్ష్యంగా భవిష్యత్తులో సాంకేతిక సహకారం, విడిభాగాల లభ్యత, పరికరాల సరఫరా ఒప్పందాల తదితర అంశాలపై సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఆధునిక, స్వయంచాలిత యంత్రాలను వాడటం ద్వారా ఓపెన్‌కాస్ట్ గనుల్లో కార్మికుల భద్రతను గణనీయంగా పెంచడంతోపాటు ప్రమాదాల రేటును భారీగా తగ్గించవచ్చని అధికారులు భావిస్తున్నారు.

**భవిష్యత్తులో సర్వీస్ యూనిట్లు ఏర్పాటయ్యే అవకాశం**

ప్రపంచస్థాయి తయారీదారులతో నేరుగా చర్చలు జరపడం వల్ల యంత్రాల కొనుగోలులో మెరుగైన నిబంధనలు, వేగవంతమైన సర్వీసు, స్థానికంగా నిర్వహణ కేంద్రాల ఏర్పాటుకు అవకాశాలు మెరుగుపడతాయి. సాంకేతిక బదిలీ ఒప్పందాల ద్వారా భవిష్యత్తులో తెలంగాణలోనే సర్వీస్ యూనిట్లు ఏర్పాటయ్యే అవకాశం ఉంది. దీనిద్వారా సింగరేణి సిబ్బందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ లభించడంతోపాటు సంస్థ నిర్దేశించుకున్న దీర్ఘకాలిక కోల్‌టుక్లీన్ ఎనర్జీ పరివర్తన లక్ష్యాలతో అనుసంధానం అయ్యేలా ఈ పర్యటన దోహదపడుతుంది. సింగరేణి సంస్థ ఇటీవల కొత్తగా రెండు భారీ బొగ్గు బ్లాకులను దక్కించుకున్న నేపథ్యంలో అమెరికా పర్యటన అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. తాడిచెర్ల ఓసీ2 బ్లాక్ నామినేషన్ పద్ధతిలో సింగరేణికి కేటాయించగా మణుగూరు పరిధిలోని 'పీకేఓసీ2 డిప్‌సైడ్' బ్లాక్‌ను వేలం ద్వారా దక్కించుకుంది.



# కొత్తూరుకు నూతన సీఐగా నాగార్జున రెడ్డి బాధ్యతలు

## ప్రజలకు మెరుగైన పోలీసు సేవలే లక్ష్యం

**కొత్తూరు, ఆగస్టు 2: (డిడి 9 వార్త ప్రతినిధి ):**

కొత్తూరు పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా నాగార్జున రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు.బాధ్యతలు చేపట్టిన అనంతరం సీఐ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడంతో పాటు శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# గొర్రె వారి ఇంట్లో ఘనంగా జన్మదిన వేడుకలు

- మనితేజను ఆశీర్వదించిన ప్రముఖులు
- భావి భారత పౌరునిగా మని తేజ ఎదగాలి
- కలాం ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు సర్వర్ అహ్మద్, సలేంద్రం
- అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు ఆనందం



**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో యాదవ సంఘం కుల పెద్ద గొర్రె గట్టయ్య మనవడు గొర్రె మని తేజ జన్మదిన వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. గొర్రె ప్రశాంతు అనూష దంపతుల ప్రధమ పుత్రుడు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పుర ప్రముఖులు హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి సర్వర్ అహ్మద్, పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పెండ్యాల సలేంద్రం, అంబేద్కర్ సంఘం ములుగు జిల్లా నాయకులు కొత్తపల్లి ఆనందం, యాదవ సంఘం ములుగు జిల్లా నాయకులు చిలుక పెద్ద కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీ కార్మికుల సమస్యలపై జీఎంకు వినతిపత్రం

## టెండర్ ప్రక్రియ వేగవంతం చేసి, అప్పటి వరకు విధుల్లో కొనసాగించాలని ఐఎన్‌టీయూసీ విజ్ఞప్తి



**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 06 (డీడీ9 వార్త):**

నర్సరీ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఐఎన్‌టీయూసీ రీజినల్ జాయింట్ సెక్రటరీ బండ కిరణ్ రెడ్డి, కాంట్రాక్ట్ వర్కర్స్ ఇన్‌చార్జి మబ్బు శంకర్ జీఎంను కలిసి వినతిపత్రం అందజేశారు. నర్సరీ కార్మికుల టెండర్ ప్రక్రియను వేగవంతం చేయాలని, కొత్త టెండర్ పూర్తయ్యే వరకు ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులను విధుల్లో నిరంతరంగా కొనసాగించాలని వారు కోరారు. కార్మికుల ఉపాధి దెబ్బతినకుండా యాజమాన్యం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర అథ్లెటిక్స్‌కు సిద్ధార్థ విద్యార్థుల ఎంపిక

- కిడ్స్ అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చాటనున్న అనుషార, సాయి అమర్త్య
- జిల్లా స్థాయిలో మెరిసిన విద్యార్థులకు పాఠశాల అభినందనలు



**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 06 (డీడీ9 వార్త):**

ఈ నెల 7, 8 తేదీలలో హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి కిడ్స్ అథ్లెటిక్స్ పోటీలకు సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. అనుషార 60 మీటర్ల పరుగుపందెంలో, సాయి అమర్త్య లాంగ్ జంప్ విభాగంలో పాల్గొననున్నట్లు పాఠశాల హెచ్‌ఎం విజయానంద్ తెలిపారు.

ఈ నెల 2న జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఆరాధ్య, విజయాంశ్‌తో పాటు కోచ్ సుధేష్‌ను హెచ్‌ఎం, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

# కమిషనరేట్ లో ఆచార్య ప్రొ. కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు

- తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్: సీపీ అంబర్ కిషోర్ ఝా.
- జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించిన రామగుండం పోలీసు కమిషనర్, అధికారులు, సిబ్బంది.

**డిడి9వార్త /రామగుండం ఆగష్టు 7:**



తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా రామగుండము పోలీసు కమీషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధికారులు, పోలీస్ సిబ్బంది ప్రొ.జయ శంకర్ సార్ చిత్రపటం వద్ద పూలను వుంచి తమ నివాళులను అర్పించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.....సిద్ధాంత కర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు 1969 తెలంగాణ ఉద్యమం, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, నాన్ ముల్కీ ఉద్యమం, మలిదశ తెలంగాణా ఉద్యమం లో పాల్గొని దేశ వ్యాప్తంగా వేదికల ద్వారా తన ప్రసంగాలతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి తెలియ జేశారు అని తెలిపారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మరింత మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్ , ఏఓ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్,రమేష్ , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆల్లపాడు గ్రామ కాంగ్రెస్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

- నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా పారా వెంకట మోహన్ రావు
- కార్యదర్శిగా వేల్పుల రమేష్ ఎన్నిక

**బోనకల్,ఆగస్ట్ 6,(డీడీ9 వార్త):**



ఆల్లపాడు గ్రామ కాంగ్రెస్ కమిటీని ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, గతంలో పాత అధ్యక్షుడీగా పని చేసిన బుంగ రాములునే అధ్యక్షుడిగా ఎంపిక చేయగా రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు ఎట్టి పరిస్థితుల్లోనూ కొత్తవారిని ఎన్నుకోవాలని ఆదేశం ఉండటంతో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కర్నాటి రామకోటేశ్వరరావు ఆల్లపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులతో మాజీ గ్రామ అధ్యక్షుడు బుంగ రాములు స్వగృహంలో సమావేశమయ్యారు,ఈ సందర్భంగా మండల నాయకుడు పారా వెంకట మోహన్రావును అధ్యక్షుడిగా,వేల్పుల రమేష్ ను కార్యదర్శిగా,మరీదు వీరబాబు కోశాధి కారిగా,మలాది లింగయ్య సహాయ కార్యదర్శిగా ,షేక్ నాగుల మీరతో కమిటీని ఎన్నుకొన్నారు,ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కర్నాటి రామ కోటేశ్వరరావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా బుంగ రాములు అమూల్యమైన సేవలు పార్టీకి అందించాడని అందుకే రాములును మండల కమిటీలో స్థానం కల్పిస్తామని అన్నారు,ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులందరూ పార్టీ నియమావళి ప్రకారం పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామంలో పార్టీకి సంబంధించిన ప్రతి కుటుంబానితో సంబంధాలు ఏర్పరచుకొని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు, అదేవిధంగా మండల స్థాయిలో గ్రామస్థాయిలో ఇంకా ఎస్సీ సెల్,బీసీ సెల్,గాంధీ పదం వంటి కమిటీలు త్వరలో వేయను ఉన్నామని ఉత్సాహంగా పార్టీలో పని చేసే వారందరికీ ఆయా కమిటీలలో స్థానం కల్పిస్తామని ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర వెంకటేశ్వరరావు,బుంగ రాములు,కందుల పాపారావు, మంద రామారావు,షేక్ దస్తగిరి,మరీదు నాగభూషణం, దొంతబోయిన వెంకయ్య,ఎనిమిదవ వార్డు మెంబర్ రోశయ్య,కాలసాని ఐతం,రాజు మందడపు రవి తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రీట్ కాజ్ వీ జే ఐ టి మార్పును సృష్టించే విద్యార్థుల ఉద్యమం

- నల్లగుంట పాఠశాలకు బెంచీలు టీవీ అందజేత
- స్ట్రీట్ కాజు వీ జే ఐ టి కి కృతజ్ఞతలు
- ఎంఈఓ ప్రభాకర్, ప్రధానోపాధ్యాయురాలు సంధ్య రాణి

**ములుగు, ఆగస్టు 6, డీ డీ 9 వార్త :**



ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి లక్ష్యంగా స్ట్రీట్ కాజ్ వీ జే ఐ టి ఆధ్వర్యంలో ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని ఎంపీపీఎస్ నల్లగుంట పాఠశాలలో ప్రత్యేక సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో పాఠశాలకు బెంచీల కొరత, డిజిటల్ విద్య కోసం స్మార్ట్ టీవీ లేకపోవడం, అలాగే పాఠశాల భవనం పైకప్పు దెబ్బతినడంతో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో విజిఐటీ విద్యార్థులు సుమారు 23 మంది పాల్గొన్నారు.మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ సార్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ రోజుల్లో యూత్ అంతా చెడు మార్గంలో ప్రయాణిస్తున్న తరుణంలో ఇలాంటి మంచి పనులకు ముందుకు రావడం చాలాసంతోషమని వారు అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారిని మనస్ఫూర్తిగా అభినందించడం జరిగింది అని అన్నారు. ఎన్జీవో తరఫున భాను మాట్లాడుతూ మాకు చాలా సంతోషంగా ఉంది అని గవర్నమెంట్ స్కూళ్లలో కనీస సౌకర్యాలు లేనందున బెంచీలు,టీవీ,.... బహుకరించడం జరిగింది అని చెప్పారు టీవీని ఆన్ చేయగా పిల్లల సంతోషానికి అవదులు లేకుండా పోయాయి. ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి గారు మాట్లాడుతూ ఇలాంటి సహాయ సహకారాలు అందించినటువంటి ఎన్జీవో కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నామని చెప్పారు. అడగగానే వచ్చి సహాయ సహకారాలు అందించడం చాలా సంతోషమని వారన్నారు. వీ జే ఐ టి కాలేజ్ స్ట్రీట్ కాజ్ విద్యార్థులకు చిన్న జ్ఞాపికను అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాధిక ,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లా సమావేశ విజయానికి శంఖారావం పూరించిన అయ్యప్ప భక్తులు

- ఏబీఏపీ గోదావరిఖని బ్రాంచ్ సమావేశంలో జిల్లా సమావేశంపై సమీక్ష
- అయ్యప్ప ధర్మ ప్రచారం, సేవా కార్యక్రమాల విస్తరణకు కార్యాచరణ
- జిల్లా కమిటీకి ఇద్దరు సభ్యుల పేర్లు ప్రతిపాదించిన బ్రాంచ్

**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 06 (డీడీ9 వార్త):**




గోదావరిఖని మార్కండేయ కాలనీలోని మార్కండేయ శివాలయంలో గురువారం అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఏ బి ఏ పి గోదావరిఖని బ్రాంచ్ సమావేశం బ్రాంచ్ అధ్యక్షులు నాగండ్ల రవికుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ఏబీఏపీ వాలంటీర్ కమాండెంట్ జనగామ తిరుపతి ముఖ్య అతిథిగా హాజరుకాగా, ఎన్‌టీపీసీ బ్రాంచ్ అధ్యక్షులు వేదాంతం శేష్‌కుమార్ (వీరప్పన్ గురుస్వామి) అతిథిగా పాల్గొని అయ్యప్ప ధర్మ ప్రచారంపై విలువైన సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆగస్టు 9న ఎన్‌టీపీసీ కాజీపల్లిలోని శ్రీమయి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించనున్న జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని నిర్ణయించారు. అలాగే గోదావరిఖని బ్రాంచ్ నుంచి ఇద్దరు సభ్యుల పేర్లను జిల్లా కమిటీకి ప్రతిపాదించారు. సమావేశంలో రానున్న అయ్యప్ప దీక్షా కాలంలో భక్తులకు సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించడంతో పాటు అయ్యప్ప ధర్మ ప్రచారాన్ని బలోపేతం చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిక్షపతి గురుస్వామి, తాటిపాముల రాజేష్, శ్రీకాంత్, రాజిరెడ్డి, గుంపుల తిరుపతి, దేవరకొండ విజయ్ కుమా,ర్ రాజు, బి.భాను ప్రసాద్, ఎన్ మహేష్ కమిటీ సభ్యులు, అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశాన్ని విజయవంతం చేసిన అందరికీ బ్రాంచ్ కార్యదర్శి ఆర్.ఎస్. మూర్తి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సింగరేణి ఏరియా ఆస్పత్రిలో 50 డయాలసిస్ బెడ్స్ ఏర్పాటు చేయాలి

- కిడ్నీ రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ డిమాండ్
- పాత డయాలసిస్ యంత్రాలను వెంటనే మార్చాలని మద్దెల దినేష్ విజ్ఞప్తి
- సింగరేణి కార్మికుల ఆరోగ్యంపై యాజమాన్యం ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన



**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 06 (డీడీ9 వార్త):**

సింగరేణి ఆర్జీ–1 ఏరియా ఆస్పత్రిలో డయాలసిస్ యూనిట్లు సరిపోక కార్మికులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే డయాలసిస్ బెడ్స్, యంత్రాల సంఖ్యను 50కు పెంచాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. గోదావరిఖని, భూపాలపల్లిలో మాత్రమే డయాలసిస్ సేవలు అందుబాటులో ఉండటంతో ఇతర ఏరియాల నుంచి వచ్చే కిడ్నీ రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఐదు డయాలసిస్ యంత్రాలు సరిపోవడం లేదని, 12 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన యంత్రాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సి.ఎస్.ఆర్., డీఎంఎఫ్‌టీఈ నిధులను కార్మికుల ఆరోగ్య సేవలకే వినియోగించాలని, 520 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ ఆస్పత్రిలో సింగరేణి కార్మికులు, వారి కుటుంబాల కోసం 50 ప్రత్యేక ఐసీయూ బెడ్స్ కేటాయించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. డిమాండ్లు నెరవేర్చకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# ఎల్లంపల్లి ప్రాజెక్టుకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

- ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ ఓ.వి. రమేష్‌బాబుకు కందుల సంధ్యారాణి వినతి
- రహదారి, వీధి దీపాలు, మంచినీటి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి
- ఎల్లంపల్లిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని సూచన

**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 06 (డీడీ9 వార్త):**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని గోదావరి నదిపై నిర్మించిన ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి తెలంగాణ ఇరిగేషన్ శాఖ ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ ఓ.వి. రమేష్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్రానికి కీలకమైన ఎల్లంపల్లి ప్రాజెక్టుకు ప్రతి సంవత్సరం వేలాది మంది పర్యాటకులు వస్తున్నప్పటికీ రహదారి, వీధి దీపాలు, మంచినీటి వంటి ప్రాథమిక సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద విద్యుత్ అలంకరణ చేపట్టి,



ప్రధాన రహదారిని అభివృద్ధి చేస్తే ఈ ప్రాంతం ప్రముఖ పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు.ঃ ప్రాజెక్టు సిబ్బంది, సందర్శకుల సౌకర్యార్థం తక్షణమే రహదారి, వీధి దీపాలు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ అలంకరణ వంటి మౌలిక వసతులు కల్పించాలని ఇంజినీరింగ్ ఇన్ చీఫ్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ పాదయాత్రలు..

- సెప్టెంబర్ 1 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి ..
- సీ.పీ.ఐ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు..

**ఆగస్టు06.డిడి9వార్త వెంకటాపురం.**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని సీపీఐ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు విమర్శించారు. ప్రజా సమస్యలపై అవగాహన కల్పిస్తూ ఆగస్టు 6 నుంచి 14 వరకు నిర్వహించే సీపీఐ పాదయాత్రలను, సెప్టెంబర్ 1న న్యూఢిల్లీలో జరిగే "చలో ఢిల్లీ – బద్లావ్ జరూరీ హై" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ధరల పెరుగుదల అరికట్టడం, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం, పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం, మహిళా రిజర్వేషన్ల అమలు, కార్మిక హక్కుల పరిరక్షణ, దళితులు, ఆదివాసీలపై దాడులను అరికట్టడం వంటి



డిమాండ్లతో ఈ ఉద్యమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వెంకటాపురం మండల కార్యదర్శి కట్ల రాజు, రైతు సంఘం నాయకులు గగ్గురి నరసింహారావు, బొల్లె నరసింహారావు, అప్పల సత్యం, ఎర్రాల శ్రీరాములు, గగ్గురి సమ్మయ్య, అల్లి విజయకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు

- వేలాడుతున్న తీగల సరిదిద్దాలని ఎన్ పీడీసీఎల్ కు మేయర్ ఆదేశం
- 7వ డివిజన్ లో సమస్యలపై అధికారులతో కలిసి పర్యటన

**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 06 (డీడీ9 వార్త):**

విద్యుత్ ప్రమాదాలు జరగకుండా వేలాడుతున్న విద్యుత్ తీగలను వెంటనే సరిచేయాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ఎన్ పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. గురువారం వార్డు సందర్శనలో భాగంగా ఏడవ డివిజన్ పరిధిలోని జీఎం కాలనీలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె. అరుణ్ శ్రీ, స్థానిక కార్పొరేటర్ వెగోలపు రమాదేవి శ్రీనివాస్ తో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్, కాలనీ వాసులు చేతికి అందేంత ఎత్తులో విద్యుత్ తీగలు ఉండటంతో వర్షాకాలంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే



స్పందించిన మేయర్ సంబంధిత ట్రాన్స్ కో ఏఈకి ఫోన్ చేసి సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని ఆదేశించారు. అవసరమైతే నగరపాలక సంస్థ వీధిదీపాల నిర్వహణ సిబ్బంది కూడా సహకరిస్తారని తెలిపారు. మేయర్ మాట్లాడుతూ... గత మూడు నెలలుగా ముందస్తు ప్రణాళికతో చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ లో ప్రధాన కాలువల పూడిక తొలగించడంతో భారీ వర్షాలు కురిసినా నగరంలో వరద ముంపు గణనీయంగా తగ్గిందన్నారు. అయితే ముందస్తు హెచ్చరికలు చేసినప్పటికీ సింగరేణి, ఎన్ టీపీసీ, ఆర్ ఎఫ్ సీఎల్ సంస్థలు స్పందించకపోవడంతో వాటి పరిసర ప్రాంతాలైన 2ఏ మోరీ, వీర్లపల్లి, రామగుండం ప్రాంతాలు జలమయమయ్యాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సహకారంతో నిధులు సమకూర్చి నగరంలోని అన్ని ప్రాంతాల్లో వరదనీటి కాలువల నిర్మాణం చేపట్టి భవిష్యత్తులో ఎలాంటి వరద ముప్పు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏడవ డివిజన్ లో రోడ్లు, కాలువల పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నాయని, యంత్రాలతో పూడిక తొలగింపు పనులు కొనసాగుతున్నాయని, త్వరలోనే అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె. అరుణ్ శ్రీ మాట్లాడుతూ... వార్డు పర్యటనలో ప్రజలు తెలిపిన సమస్యలను నమోదు చేసి దశలవారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఏడవ డివిజన్ లో ప్రధాన కాలువలు, రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ సంపత్ కుమార్, ఈఈ శాంతి స్వరూప్, టీపీఎస్ నవీన్, ఏఈలు అన్వేష్, మనోజ్, నరేష్, శానిటరీ ఇన్ స్పెక్టర్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం...

- 109 జీవో అమలు చేయకుండా ఆదివాసీలకు అన్యాయం..
- పోలీస్ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలి. జై ఆదివాసీ యువశక్తి.

**ఆగస్టు06 డిడి9 వార్త వెంకటాపురం.**



రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ కానిస్టేబుల్ నియామక నోటిఫికేషన్‌లో ఏజెన్సీ ప్రాంతాలకు వర్తించే జీవో 109ను అమలు చేయకుండా ఆదివాసీ నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేసిందని జై ఆదివాసీ యువశక్తి (JAYS) జిల్లా అధ్యక్షురాలు కొడిపె నయోమి ఆరోపించారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంత పోలీస్ స్టేషన్లలోని ఖాళీలను జీవో 109 ప్రకారం భర్తీ చేయాల్సి ఉండగా, ఆ నిబంధనను ఉద్దేశపూర్వకంగా విస్మరించి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వాలు విడుదల చేసిన నియామకాల్లో ఈ జీవో అమలైందని గుర్తు చేశారు. ఆదివాసుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తానే ఆదివాసీలకు అన్యాయం చేస్తోందని, ఐదో షెడ్యూల్ ప్రాంతాలకు సంబంధించిన హక్కులను కాలరాస్తోందని ఆమె ఆరోపించారు. జీవో 183, జీవో 109లను విస్మరించి అంగన్‌వాడీ మరియు పోలీస్ నియామక నోటిఫికేషన్లు విడుదల చేయడం ఆదివాసీ హక్కుల ఉల్లంఘనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఆదివాసీల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రస్తుత పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్‌ను రద్దు చేసి, జీవో 109 అమలు చేస్తూ కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే ఆదివాసీ సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఈ అంశంపై నైతిక బాధ్యత వహించాలని, లేనిపక్షంలో రాజీనామా చేయాలని కోరారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోకపోతే జై ఆదివాసీ యువశక్తి ఆధ్వర్యంలో అన్ని ఐటీడీఏ కార్యాలయాల ముట్టడి, ఏజెన్సీ బంద్ తదితర దశలవారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## ఆగస్టు 10 'జైల్ భరో'ను జయప్రదం చేయండి..

### సి.పి.ఎం పార్టీ మండల కార్యదర్శి వాసు..



**ఆగస్టు 06 డిడి 9 వార్త వెంకటాపురం.**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10న నిర్వహించే "జైల్ భరో" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గ్యానం వాసు పిలుపునిచ్చారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, లేబర్ కోడ్‌లు, విద్యుత్ సవరణ బిల్లు–2025, రైతు వ్యతిరేక విధానాలు, ఉపాధి హామీ పథకానికి నిధుల కోతలను తీవ్రంగా విమర్శించారు. కార్మికులు, ఉద్యోగులు, రైతులు, వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కట్ల నరసింహచారి, మండల కమిటీ సభ్యులు చిట్టెం ఆదినారాయణ, కాపుల వెంకటేశ్వర్లు, బొగట విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి కృపతో గ్రామాలు సుభిక్షంగా ఉండాలి

- ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి
- పుట్టొనిగూడ,కమ్మధానం గ్రామాలలో బోనాల మహోత్సవం
- పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి



**షాద్ నగర్ 06 ఆగస్ట్ ( డిడి 9 వార్తా ప్రతినిధి):**

షాద్ నగర్ నియోజక వర్గంలోని పుట్టొనిగూడ, కమ్మధానం గ్రామాలలో బోనాల మహోత్సవ కార్యక్రమాలలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ నగరాలు,గ్రామాలు అనే తేడా లేకుండా ప్రజలందరినీ ఒకేతాటిపైకి తెచ్చే భక్తి,ఐక్యత మరియు సామాజిక స్ఫూర్తి ఈ బోనాల పండుగలో కనిపిస్తుందని ఆయన స్పష్టం చేశారు.శ్రావణమాస ఉత్సవాల వేళ అమ్మవారి కృపతో వర్షాలు సమృద్ధిగా కురవాలని, గ్రామాలు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్మదానం సర్పంచ్ లతా కిరణ్ కుమార్ గౌడ్,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు నర్సిములు, యారం శేఖర్ రెడ్డి,శేఖర్ పంతులు, శేరిగూడ ప్రశాంత్ రెడ్డి,జగన్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు వార్డు సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయ శంకర్ సార్ ఆశయాలను కొనసాగిద్దాం..

### ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి.



**మణుగూరు.ఆగస్టు 6 (డి డి 9వార్త)**

సమాజాన్ని నిత్యం చైతన్యం చేయడం ద్వారా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయ శంకర్ సార్ ఆశయాలను కొనసాగించవచ్చని ఆ దిశగా ప్రతి గులాబీ సైనికుడు ముందుకు సాగాలని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆగస్ట్ 06 వ తేదీన ప్రొఫెసర్ జయ శంకర్ సార్ జయంతి వేడుకలను పీవీ కాలనీ జయ శంకర్ సార్ టి బి జి కె యస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. జయ శంకర్ సార్ అస్తిత్వ ఆలోచన విధానం తెలంగాణకు స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన సిద్ధాంతకర్త, స్వయం పాలన స్వప్నికుడు అని ఆయన తెలియచేశారు.. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ కి సముచిత గౌరవం దక్కిందని భూపాలపల్లి జిల్లాకు, వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఆయన పేరును పెట్టి ఆయనను చిరస్థాయిగా నిలిపిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్, మస్తాన్, సర్వే నరేష్. కళ్యాణ్, అజ్మీర్ అశోక్, తక్కివుద్దీన్, పూర్ణచంద్రరావు, ఊరడి శ్రీనివాస్ బంగారి సురేష్, కె సి హెచ్.పి బాలాజీ తదితరులు పాల్గొన్నారు

DD9 వార్త
తెలుగు దినపత్రిక
DD9 Vaartha
శుక్రవారం
07-08-2026

## నెల్లిపాక సొసైటీ చైర్మన్ ను వెంటనే పదవి నుండి తొలగించాలి..

- స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పందించాలి.
- అధికారులపై ఒత్తిడి తెస్తున్న అధికార పార్టీ.
- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్.




**మణుగూరు.ఆగస్టు 6 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం మండలం లోని నెల్లిపాక సహకార పరపతి సంఘం చైర్మన్ తుక్కాని మధుసూదన్ రెడ్డి ని చైర్మన్ పదవి నుంచి తొలగించాలని, కొల్లగొట్టిన రైతుల సొమ్మును వెంటనే రికవరీ చేయాలని, ఈ విషయంపై స్థానిక పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు స్పందించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ అన్నారు.మండల కేంద్రంలోని తెలంగాణ భవన్ లో వారు పాత్రికేయులతో మాట్లాడుతూ, 2021-2022 లో జరిగిన ఆడిట్ సందర్భంగా సంఘం లోని సుమారు 20 లక్షల రూపాయలు సంఘ చైర్మెన్,కార్యదర్శి జమా ఖర్చులు చూపలేదని,మరి ఆ రైతుల సొమ్ము ఎవరి జేబులో ఉందని,4 సంవత్సరముల సుదీర్ఘ విచారణ అనంతరం అధికారులు సర్ చార్జ్ నోటీసులు జారీ చేశారని,తక్షణమే ఆ సొమ్మును 18 శాతం వడ్డీ తో సహా రికవరీ చేయాలన్నారు. రైతుల సొమ్ము కాజేసిన సంఘ చైర్మెన్ ను వెంటనే విధులనుండి తొలగించాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు.ఒక్క సంవత్సరం లోనే 20 లక్షల రైతుల సొమ్మును కాజేస్తే మిగిలిన ఆరు సంవత్సరాలు ఎంత కొల్లగొట్టారో అని అనుమానం వ్యక్తం చేశారు. కొల్లగొట్టడమే కాకుండా అధికారులను విచారణ జరపకుండా అడుగడునా అడ్డుకుంటూ, అధికార పార్టీ మంత్రులతో,స్థానిక శాసనసభ్యులతో అధికారులపై విచారణ జరగకుండా ఒత్తిడి తీసుకు వచ్చాడని,ఎట్టకేలకు అధికారులు ఈ సమస్యను చేధించి సర్ చార్జ్ నోటీసులు జారీ చేశారని అన్నారు.రైతుల సొమ్మును లెక్క చూపకుండా తన స్వప్రయోజనాలకు వాడుకున్న చైర్మెన్ ఒక్క క్షణం కూడా పదవిలో కొనసాగే అర్హత లేదని,నైతిక బాధ్యత వహిస్తూ తానే వైదొలగాలన్నారు. 2022 నుండి ఈ రోజు వరకు అధికారులు సంఘం లోని జమా ఖర్చులపై రీ ఆడిట్ నిర్వహిస్తే ఇంకా చాలా విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు. సర్ చార్జ్ నోటీసులు తీసుకోకుండా చైర్మెన్ స్థానిక శాసనసభ్యుల తో నోటీసులు జారీ చేసిన అధికారులపై ఒత్తిడి తీసుకు వస్తున్నాడని, తమ దగ్గర పూర్తి ఆధారాలు ఉన్నాయన్నారు. ఇది రైతుల సొమ్ము అని,బాధ్యాయుతమైన పదవిలో ఉండి రైతుల సొమ్ము పై రాబందు లా వాలి, పైగా మేకపోతు గాంభీర్యాలకు పోవద్దని,రైతులపై చిత్తశుద్ధి ఉంటే,దమ్ము, ధైర్యం ఉంటే పదవికి రాజీనామా చేసి, వడ్డీ తో సహా రైతుల సొమ్మును సంఘంలో జమ చేసి తాను నిర్ధోషినని విచారణ జరిపించుకోవాలని చైర్మెన్ కు సవాల్ విసిరారు.కార్యాలయ సిబ్బందికి ఒక న్యాయం, చైర్మెన్ కు ఒక న్యాయం ఉండదని తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని, రికవరీ సొమ్ము జమ చేయాలని,అధికారులు దీనికి బాధ్యత వహించాలని,లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కందుల కృష్ణార్జునరావు, ఈదర సత్యనారాయణ,కంచుగట్ల వీరభద్రం,వెన్న అశోక్ కుమార్,నక్కనబోయిన పాపారావు,నేలపట్ల సత్యనారాయణ రెడ్డి,చుంచు రామ్మూర్తి,కంసాని సత్యనారాయణ, శివారపు డాక్టర్ బాబు,తదితర నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల్లో ఆరోగ్య చైతన్యం




**జనగామ ఆగస్టు 6(డిడి 9వార్త )బ్యూరో**

నర్మెట్ట గ్రామ సర్పంచ్ గోపగోని శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్‌లో గురువారం విద్యార్థినులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 10వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థినులు ఇందులో పాల్గొన్నారు. ప్రముఖ వైద్యురాలు డా. జి. సంయుక్త మాట్లాడుతూ క్రమశిక్షణ, బాధ్యతాయుత జీవనం, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, కాలానుగుణ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. సమతుల్య ఆహారం, తగిన నిద్ర, నిత్య వ్యాయామంతో రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చని తెలిపారు. అనారోగ్య సమస్యలు ఎదురైతే స్వయంగా మందులు వాడకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. పుష్పకుమారి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వి. త్రిపాల్ రెడ్డి తదితరులు డా. సంయుక్తను సన్మానించారు.

## ఆచార్య జయశంకర్ కు ఘన నివాళి

### తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శి.. జయశంకర్ ఆశయాల సాధనే నిజమైన నివాళి: మేయర్ మహంకాళి స్వామి




**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 06 (డీడీ9 వార్త):**

తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు.

మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె. అరుణ్ శ్రీ కలిసి ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ..., తెలంగాణ కోసం నీళ్లు, నిధులు, నియామకాల సాధనకు జీవితాంతం పోరాడి ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన ఊపిరి పోశారని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆయన మన మధ్య లేకపోవడం తీరని లోటని అన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముస్తఫా, గట్ల రమేష్, శంకర్ నాయక్, ధూళికట్ట సతీష్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, మెప్మా సీఓలు, నగరపాలక సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం-వాజేడు రహదారికి మోక్షం కల్పించండి

- వారం రోజుల్లో పనులు ప్రారంభం కాకపోతే కాంట్రాక్టర్‌ను మార్చాలి
- ఏపీ ఆర్అండ్‌బీ మంత్రికి మరియు తెలంగాణ ఆర్ అండ్ బి ఉన్నతాధికారులకు మంత్రి తుమ్మల విజ్ఞప్తి
- 100 కి.మీ. ప్రయాణానికే మూడు గంటలు
- ప్రజల ఆవేదనకు స్పందించిన మంత్రి తుమ్మల

**ఆగస్టు 6 డిడి 9 వార్త దుమ్ముగూడెం**



భద్రాచలం నుంచి వాజేడు వరకు అధ్వాన్నంగా మారిన రహదారికి తక్షణమే మోక్షం కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ రోడ్లు–భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిని కోరారు. బుధవారం ఈ మార్గంలో ప్రయాణించిన సందర్భంగా రహదారి దుస్థితిని చూసిన నాలుగు మండలాల ప్రజలు మంత్రిని అడ్డుకుని తమ సమస్యలను వివరించారు. గతంలో మీరు ఆర్అండ్‌బీ మంత్రిగా ఉన్నప్పుడు ఈ రహదారి నిర్మాణం జరిగిందని, అనంతరం ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 100 కిలోమీటర్ల ప్రయాణానికే మూడు గంటల సమయం పడుతోందని, ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు తెలిపారు. ప్రజల సమస్యలను విన్న వెంటనే స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి, సంబంధిత అధికారులకు, తెలంగాణ ఆర్అండ్‌బీ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. రహదారి మరమ్మతులు, అభివృద్ధి పనులను అత్యవసరంగా ప్రారంభించి ప్రజల కష్టాలకు ముగింపు పలకాలని విజ్ఞప్తి చేశారు. వారం రోజుల్లో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటానని మంత్రి తుమ్మల స్థానికులకు హామీ ఇవ్వడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, రహదారి అభివృద్ధి పనులకు ఇప్పటికే పరిపాలనా అనుమతులు లభించినప్పటికీ కాంట్రాక్టర్ ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడం ఆందోళనకరమని మంత్రి జనార్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వారం రోజుల్లోగా పనులు ప్రారంభం కాకపోతే ప్రస్తుత కాంట్రాక్టర్‌ను తొలగించి, కొత్త టెండర్లు పిలిచి పనులను వేగవంతం చేయాలని కోరారు. దీనిపై మంత్రి జనార్ధన్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భద్రాచలం–వాజేడు రహదారి అభివృద్ధి పనులు మొత్తం మూడు ప్యాకేజీలుగా చేపట్టనున్నారు. భద్రాచలం నుంచి ఏటపాక వరకు ఆంధ్రప్రదేశ్ పరిధిలోని 7.8 కిలోమీటర్ల రహదారిని రూ.3.70 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. ఏటపాక నుంచి చర్ల మండలంలోని సుబ్బంపేట వరకు 56.8 కిలోమీటర్ల మేర భద్రాద్రి డివిజన్ పరిధిలో రూ.67.58 కోట్లతో పనులు చేపట్టనున్నారు. సుబ్బంపేట నుంచి వాజేడు వరకు ములుగు డివిజన్ పరిధిలోని 48 కిలోమీటర్ల రహదారిని రూ.44 కోట్లతో నిర్మించనున్నారు. మొత్తం 112.6 కిలోమీటర్ల పొడవున సుమారు రూ.115.28 కోట్ల వ్యయంతో ఈ రహదారి అభివృద్ధి కానుంది. ఈ పనులను ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాసరెడ్డి, తెలంగాణ చీఫ్ ఇంజినీర్ బీవీ రావు పర్యవేక్షించనుండగా, భద్రాచలం, ములుగు ఈఈలు క్షేత్రస్థాయిలో అమలును పర్యవేక్షించనున్నారు. ముఖ్యంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి వచ్చే లక్షలాది మంది భక్తులు రహదారి దుస్థితి కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి తుమ్మల అధికారులను కోరారు.

## పేద ప్రజల వేగుచుక్క. పట్టిన పట్టు వదలని విక్రమార్కుడు

- ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి
- ఆయన నమ్ముకున్న ఆశయాలు, సిద్ధాంతాల కోసం తుదిశ్వాస వరకు పోరాడిన వ్యక్తి అయోధ్య.
- సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు, కూనంనేని సాంబశివరావు.

**మణుగూరు.ఆగస్టు 6 (డి డి 9వార్త)**




పేద ప్రజల వేగుచుక్క. పట్టు వదలని విక్రమార్కుడు, తను నమ్ముకున్న సిద్ధాంతం కోసం పేద ప్రజల కోసం నిత్యం పరితపించే నాయకుడు కామ్రేడ్ అయోధ్య గారు అని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.మణుగూరు మండలం లోని రామానుజవరం గ్రామంలో గురువారం నాడు జరిగిన అయోధ్య గారి ప్రథమ వర్ధంతి కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మరణించినా పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి కామ్రేడ్ అయోధ్య గారు అని ,అందుకే ఆయన ప్రథమ వర్ధంతి సభకు ఇంతమంది రావడం దీనికి నిదర్శనం అన్నారు. పేద ప్రజలు, కార్మికులు, రైతులు, గిరిజనులు, అణగారిన బడుగు బలహీన వర్గాల కోసం జీవితాంతం సుమారు 45 సంవత్సరాలకు పైబడి పోరాడిన ఉద్యమ నాయకుడు చిరస్మరణీయుడు అయోధ్య గారు మరణించి సంవత్సరం అవుతున్న ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయారని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అదే మనం ఆయనకు ఇచ్చేటటువంటి ఘన నివాళి అని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రామానుజవరం గ్రామంలో సుమారు 22 అడుగుల అయోధ్య స్మారక స్తూపాన్ని కూనంనేని సాంబశివరావు గురువారం నాడు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రథమ వర్ధంతి సభలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను ఆయన సమస్యగా భావించి పినపాక నియోజక వర్గంలో మణుగూరు మండలంలో గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పేద ప్రజల కోసం ఆయన ఎంతో కృషి చేశాడని ఏదైనా పట్టుకుంటే అది సాధించేవరకు వదలడని అలాంటి నాయకుడిని నేను చూడలేదని, అలాంటి నాయకుల్ని ఆదర్శంగా తీసుకొని నేడు యువత ముందుకు సాగాలని ఎన్నో అవకాశాలు వచ్చి కోట్లాది రూపాయలు సంపాదించుకునే అవకాశం ఉన్న నిజాయితీగా పార్టీ కోసం పని చేశారని వారు అకస్మాత్తుగా మరణించడం బాధాకరమని వారు ఎక్కడున్నా వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఇలాంటివారు చరిత్రలో నిలిచి పోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరు వెంకటేశ్వరరావు, కొత్తగూడెం మేయర్ మూడు గణేష్ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి ఎస్ డి సలీం, కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్ చలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు,మువ్వ వెంకటేశ్వరరావు, రేసు ఎల్లయ్య, సిపిఐ మణుగూరు మండల పట్టణ కార్యదర్శి జక్కుల రాజబాబు, జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు,వై.రాం గోపాల్ , సోందే కుటుంబరావు, ఎడారి రమేష్, సర్పంచి బాడిస కల్పన,ఉషారాణి, బాడిస సతీష్, నోముల రవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, కుర్రం రవి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి చలపతిరావు, సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, సిపిఐ ఎంఎల్ (మాస్ లైన్ )జిల్లా అధ్యక్షులు రూపురెడ్డి మధుసూదన్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ జిల్లా సమితి సభ్యులు ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మాట్లాడారు.

## పాయం, పొంగులేటిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు.

- అభివృద్ధిపై ప్రజల మధ్య బహిరంగ చర్చకు సిద్ధం: యూత్ కాంగ్రెస్ నాయకులు.

**గుండాల, ఆగస్టు 6 (డిడి 9వార్త):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని గుండాల మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు సంబంధించిన అంశంపై చట్టం తన పని తాను చేసుకుంటుందని, అయితే ఆ అంశాన్ని రాజకీయ విమర్శలకు వేదికగా మార్చి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని నాయకులు పేర్కొన్నారు.

మండల కాంగ్రెస్ నాయకుడు వాంకుడోత్ బీకోజీ మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యేపై వచ్చిన ఆరోపణల విషయంలో వాస్తవాలు దర్యాప్తులోనే తేలుతాయని అన్నారు. చట్ట ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. బీఆర్ఎస్ నాయకులు తమ పార్టీని సమర్థించుకోవడంలో అభ్యంతరం లేదని, అయితే కాంగ్రెస్ నాయకులను లక్ష్యంగా చేసుకుని అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. గత పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ గుండాల మండలంలో చేసిన అభివృద్ధిని ప్రజలే అంచనా వేస్తారని పేర్కొంటూ, మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థిని కూడా నిలబెట్టుకోలేని పరిస్థితి ఆ పార్టీ ప్రజాభిమానాన్ని కోల్పోయిందనడానికి నిదర్శనమని విమర్శించారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దార అశోక్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లపై విమర్శలు చేసే వారు ముందుగా ఆయన నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను తెలుసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గుండాల మండలంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. చీమలగూడెం పీఆర్ రోడ్డు నుంచి ఇప్పలచెలక వరకు రూ.1 కోట్లతో బీటీ రోడ్డు, కొడవటంచ పీఆర్ రోడ్డు నుంచి నడిమిగూడెం వరకు రూ.1.50 కోట్లతో బీటీ రోడ్డు, కొడవటంచ నుంచి నాగారం వరకు రూ.2 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా సుమారు రూ.10 కోట్లతో చెక్‌డ్యామ్‌లు నిర్మించడం, గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం, పార్టీలకు, కులాలకు అతీతంగా సుమారు 500 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వంటి కార్యక్రమాలు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో అమలయ్యాయని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనులపై ఎప్పుడైనా ప్రజల సమక్షంలో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. భవిష్యత్తులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గుర్రం పుష్పరాజ్, మండల నాయకులు వాంకుడోత్ రమేష్, భూక్య శ్రీను, పాయం గణేష్, సనప రాంబాబు, జాటోత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఫత్తేషాపూర్‌లో మద్య నిషేధం కోసం మహిళల ర్యాలీ

**జనగామ ఆగస్టు 6(డిడి 9వార్త )బ్యూరో**

రఘునాథపల్లి మండల పరిధిలోని ఫత్తేషాపూర్ గ్రామంలో మద్య నిషేధం అమలు చేయాలని కోరుతూ మహిళా సంఘాల ఆధ్వర్యంలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామ వీధుల్లో ర్యాలీ చేపట్టిన మహిళలు మద్యం కారణంగా కుటుంబాలు ఆర్థిక, సామాజికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని బెల్ట్ షాపులను వెంటనే మూసివేసి అక్రమ మద్యం విక్రయాలను అరికట్టాలని ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. మద్యం రహిత గ్రామ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మహిళా సంఘాల ప్రతినిధులు పిలుపునిచ్చారు.ఇ ఈ కార్యక్రమంలో పత్తేషాపూర్ ఉపసర్పంచ్ గద్దం సందీప్ ఇబ్రహీంపూర్ గ్రామ సర్పంచ్ పోకల శ్రీనివాస్ చింత నరేష్ యామంకి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారి భక్తితో ఊరంతా ఒక్కటైంది..

- దూసకల్ లో వైభవంగా బోనాల పండుగ
- దూసకల్ గ్రామంలో దుమ్మురేపిన బోనాల జాతర...
- అమ్మవారి భక్తిలో మునిగిన గ్రామం
- డప్పు చప్పుళ్లు.. పోతురాజుల విన్యాసాలు..
- వేలాది భక్తుల సందడి మధ్య అంగరంగ వైభవంగా బోనాల మహోత్సవం
- అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంటా ఆనందం, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలి
- ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



**షాద్ నగర్ 06 ఆగస్ట్ (డిడి 9 వార్తా ప్రతినిధి):**

ఫరూఖ్‌నగర్ మండలం దూసకల్ గ్రామంలో బోనాల పండుగ వేడుకలు ఘనంగా, నిర్వహించారు. గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు జరిగిన ఈ మహోత్సవానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి భావంతో మహిళలు సంప్రదాయ బోనాలను సమర్పించగా.. డప్పు వాయిద్యాలు, పోతురాజుల విన్యాసాలు, తొట్టేల సాంస్కృతిక కార్యక్రమాలతో దూసకల్ గ్రామం మొత్తం ఆధ్యాత్మిక ఊరేగింపు సంతరించుకుంది. చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని బోనాల సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక వర్షాలు బాగా పడి ,పాడి పంటలు మరియు ప్రతి కుటుంబం కృపాక టాక్షాలు దూసకల్ గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల ఐకమత్యం గ్రామ అభివృద్ధికి ఎంతో ముఖ్యమని, ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, మాజీ ఎంపీటీసీ ,వార్డు సభ్యులు, యువ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు అమ్మవారి ఆశీస్సులతో దూసకల్ గ్రామం సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు..

# సీపీఐ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర..

**అంబేద్కర్ సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ.**




**మణుగూరు.ఆగస్టు 6 (డి డి 9వార్త)**

మణుగూరు మండల సీపీఐ పార్టీ నాయకులు దివంగత కామ్రేడ్ అయోధ్య గారి ప్రథమ వర్ధంతి కార్యక్రమం గురువారం నాడు మండలం లోని రామానుజవరం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 22 అడుగుల ఎత్తు గల భారీ స్మారక స్తూపాన్ని ఆవిష్కరించారు.

కార్యక్రమం అనంతరం రామానుజవరం గ్రామం నుండి మణుగూరు వరకు సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ తో ప్రజా చైతన్య యాత్రను నిర్వహించారు.మణుగూరు పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహానికి,తెలంగాణ తల్లి విగ్రహానికి, కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం చౌరస్తా లో ప్రజానాట్యమండలి కళాకారుల ఆధ్వర్యంలో కళారూపాల్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబిర్ పాషా మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ,రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 6 వ తేదీ నుండి 12వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్రలు కొనసాగిస్తున్నామని దేశంలో ఉన్నటువంటి అంశాలపై దేశవ్యాప్తంగా ఆల్ ఇండియా సిపిఐ పార్టీ ఇచ్చినటువంటి పిలుపుమేరకు అన్ని జిల్లాల్లో ప్రజా చైతన్య యాత్రలు కొనసాగిస్తున్నామని ,దీనిలో భాగంగా ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తేవడానికి యాత్ర కొనసాగిస్తున్నామని వారు తెలియజేశారు. భవిష్యత్తులో ప్రభుత్వాలు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరు వెంకటేశ్వరరావు, కొత్తగూడెం మేయర్ మూడు గణేష్, సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు ,జిల్లా సమితి సభ్యులు వై రామ్ గోపాల్, జంగ మోహన్ రావు ఎడారి రమేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, మండల పట్టణ సహాయ కార్యదర్శిలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులతో డప్పు దళంతో ఆటపాట కొనసాగించారు.

# మొదటివిడత దోమల మందు పిచికారి ప్రారంభం

**ఆగస్టు 6 డిడి 9 వార్త దుమ్ముగూడెం**

దుమ్ముగూడెం మండలం పర్ణశాల పి హెచ్ సి పరిధిలో గల పర్ణశాల పంచాయతీ గ్రామాల్లో పర్ణశాల పెద్ద బండిరేవు ముసలమడుగు సీతానగరం గ్రామాల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు మొదటి విడత దోమల మందు పిచికారి కార్యక్రమం పర్ణశాల సర్పంచ్ వాగే ఖాదర్ బాబు పి హెచ్ సి డాక్టర్ నయన ఆధ్వర్యంలో గురువారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అధికారి ధర్మారావు ఎంటీఎస్ రామకృష్ణ హెచ్ ఎ నాగేశ్వరరావు మరి ఏఎన్ఎం నర్సమ్మ ఆశాలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లపై అవినీతి ఆరోపణల దుమారం

- లబ్ధిదారుల నుంచి రూ.లక్ష వసూళ్లు చేస్తున్నారంటూ మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు ఆరోపణలు
- పోచమ్మ తల్లి సాక్షిగా ప్రమాణం చేయాలని అధికార పార్టీ నేతలకు సవాల్
- అవినీతిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్



**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 05 (డీడీ9 వార్త):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం రామగుండం ప్రాంతంలో అవినీతి కూపంగా మారిందని రామగుండం మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు తీవ్ర ఆరోపణలు చేశారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, లబ్ధిదారుల జాబితాలో పేరు ఉన్న ప్రతి పేద కుటుంబం నుంచి ఇల్లు మంజూరు చేస్తామనే పేరుతో రూ.1 లక్ష వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో అధికార పార్టీకి చెందిన కొందరు ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు ఇల్లు మంజూరు కోసం కార్యాలయ ఖర్చులు, ఫైల్ ప్రాసెసింగ్ పేర్లతో బాహాటంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, గతంలో మంజూరైన ఇళ్లను తిరిగి ఇప్పుడే మంజూరు చేస్తున్నట్లు ప్రచారం చేస్తూ పేదలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రైవేట్ నిర్మాణాల్లో కూడా కొందరు నాయకులు జోక్యం చేసుకుని ప్రజలను బెదిరిస్తున్నారని ఆరోపించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అవినీతిపై విజిలెన్స్‌కు ఫిర్యాదు చేసిన వారినే లక్ష్యంగా చేసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆమె అన్నారు. స్థానిక కాంట్రాక్టర్లను పక్కనబెట్టి బినామీలకు పనులు అప్పగించడం వల్ల నాణ్యతలేని పనులు జరుగుతున్నాయని, భారీ స్థాయిలో పర్సంటేజీల వ్యవహారం నడుస్తోందని ఆరోపించారు. గోదావరిఖనిలోని పోచమ్మ తల్లి ఆలయంలోకి వచ్చి ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఒక్క రూపాయి కూడా వసూలు చేయలేదని అధికార పార్టీ నాయకులు ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. పేదలను దోచుకుంటున్న అవినీతి వ్యవహారాలపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాధితులతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు హెచ్చరించారు.

# ప్రథమ శ్రేణి విద్యార్థినికి రూ.11 వేల ప్రోత్సాహక బహుమతి

- విద్యార్థిని తల్లి, ప్రధానోపాధ్యాయుడిని ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్

**బాన్సువాడ, ఆగస్టు 04(డిడి9 వార్త):**



పెద్దకొడప్‌గల్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ కాటేపల్లి పాఠశాలలో పదో తరగతిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని సాబ్లె నందిని తరఫున ఆమె తల్లి జేవంతి మధుసింగ్‌కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్ రూ.11 వేల విలువైన ప్రోత్సాహక చెక్కును మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థిని విజయానికి తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, నందిని తల్లి జేవంతి మధుసింగ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే జడ్పీహెచ్ఎస్ కాటేపల్లి పాఠశాల పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడంలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని కొనియాడారు.ఉపాధ్యాయుల తరఫున పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల ఇన్‌చార్జి విద్యాధికారి ప్రవీణ్ కుమార్‌ను మల్లప్ప పటేల్ శాలువాతో సత్కరించి అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించడం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సేవలను గుర్తించడం ద్వారా సమాజ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టీ. యాదవ్, మూడ్ శంకర్, ఆర్. లలిత, వి. సునీత, ఎం. సుజాత, ఎం. భక్షిరామ్, జి. మంజుల, పి. అశోక్, దేవదాస్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# అటవీ భూముల రక్షణకు కట్టుదిట్ట చర్యలు









**నిజామాబాద్, ఆగస్టు 06 (డీడీ 9 వార్త):**

జిల్లాలో అటవీ భూముల ఆక్రమణలను అరికట్టడం, ఇప్పటికే జరిగిన ఆక్రమణలను చట్టపరంగా తొలగించడం, అటవీ సంపదను సంరక్షించడం, పర్యావరణ పరిరక్షణకు చర్యలను బలోపేతం చేయడం లక్ష్యంగా పోలీసు శాఖ, అటవీశాఖల సంయుక్త సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య, జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్ సంయుక్తంగా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ అటవీ భూముల ఆక్రమణలు ప్రభుత్వ ఆస్తికి, పర్యావరణానికి తీవ్రమైన నష్టం కలిగించే అంశమని పేర్కొన్నారు. అటవీ భూములపై అక్రమ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, భూమి మార్పిడి, చెట్ల నరికివేత, అక్రమ తవ్వకాలు, కలప అక్రమ రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. జియో ట్యాగింగ్, డ్రోన్ సర్వేలు, క్రమానుగత తనిఖీలు నిర్వహిస్తూ ఆధారాలు సేకరించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమాచారం అందిన వెంటనే పోలీసు, అటవీశాఖలు సంయుక్తంగా స్పందించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా అటవీ అధికారి మాట్లాడుతూ అటవీ భూములను రక్షించడం ప్రతి శాఖతో పాటు ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. అటవీ భూముల సరిహద్దుల గుర్తింపు, కేసుల నమోదు, కోర్టు వ్యవహారాల్లో సమన్వయం వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సమావేశంలో అటవీ భూములపై ఉన్న ఆక్రమణలను గుర్తించి దశలవారీగా తొలగించేందుకు సంయుక్త కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని, ఆక్రమణలు, అక్రమ చెట్ల నరికివేత, కలప అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, రెండు శాఖల మధ్య సమాచార మార్పిడిని వేగవంతం చేసి తక్షణ స్పందన వ్యవస్థను బలోపేతం చేయాలని నిర్ణయించారు. అవసరమైన ప్రాంతాల్లో సంయుక్త తనిఖీలు, ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించడంతో పాటు డ్రోన్లు, జీపీఎస్ మ్యాపింగ్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించాలని నిర్ణయించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో అటవీ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సరిహద్దు ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ చేపట్టి కొత్త ఆక్రమణలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశం అనంతరం రెండు శాఖలు సమన్వయంతో పనిచేస్తూ అటవీ భూముల రక్షణకు, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగిస్తామని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఉప పోలీసు కమిషనర్ శుభం ప్రకాశ్, అటవీ విభాగాధికారి చంద్రశేఖర్ రావు, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ సహాయ కమిషనర్లు ప్రకాష్ యాదవ్, వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్, ప్రత్యేక శాఖ పరిశీలకులు శ్రీధర్ రెడ్డి, మల్లేష్, పోలీసు శాఖకు చెందిన సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఉప ఇన్స్పెక్టర్లు, అటవీశాఖకు చెందిన రేంజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర వాహన దొంగ అరెస్ట్

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06:**

క్యాబ్ డ్రైవర్లను నమ్మించి వాహనాలతో పరారవుతున్న అంతర్‌రాష్ట్ర దొంగను కుకునూరుపల్లి పోలీసులు అరెస్ట్ చేసినట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ తెలిపారు. గురువారం సిద్దిపేట సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను సీపీ వెల్లడించారు. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన పెండ్యాల సుదర్శన్ (32) సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో అంతర్‌రాష్ట్ర స్థాయిలో దొంగతనాలకు పాల్పడుతున్నాడు. దూర ప్రాంతాలకు వెళ్లాలని క్యాబ్ డ్రైవర్లను నమ్మించి తీసుకెళ్లి, మార్గమధ్యలో డ్రైవర్లు కిందకు దిగిన సమయంలో కారుతో పరారవ్వడం ఇతని నైజం. వికారాబాద్ జిల్లాకు చెందిన ఒక ఓలా క్యాబ్ డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసిన పోలీసులు సీసీటీవీ దృశ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు పలు జిల్లాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడని సీపీ తెలిపారు. నిందితుడి వద్ద నుంచి స్విఫ్ట్ డిజైర్ కారు, టయోటా ఎటియోస్ కారు, రాయల్ ఎన్‌ఫీల్డ్ హంటర్ బైక్ మొత్తం రూ.10 లక్షల విలువైన వాహనాలను స్వాధీనం చేసుకుని, నిందితుడిని కోర్టులో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. ఈ కేసును సమర్థవంతంగా ఛేదించిన కుకునూరుపల్లి పోలీసులను సీపీ సాధన రష్మీ పెరుమాళ్ అభినందించారు.

# ఆచార్య జయశంకర్‌కు పోలీస్ కమిషనరేట్‌లో ఘన నివాళి

## తెలంగాణ సాధనకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు: సీపీ అంబర్ కిషోర్ ఝా

**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 06 (డీడీ9 వార్త):**



తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అధికారులు, పోలీసు సిబ్బంది కూడా పుష్పాంజలి ఘటించి తమ గౌరవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ....., తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. 1969 తెలంగాణ ఉద్యమం, నాన్‌ముల్కీ ఉద్యమం, మలిదశ తెలంగాణ ఉద్యమం వంటి పలు ఉద్యమాల్లో కీలక పాత్ర పోషిస్తూ దేశవ్యాప్తంగా తన ప్రసంగాల ద్వారా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారని తెలిపారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని ప్రజల్లో చైతన్యం కల్పించిన గొప్ప సిద్ధాంతకర్తగా ఆయన నిలిచారని, ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. జయశంకర్ స్ఫూర్తితో ప్రజలకు పోలీసు శాఖ ద్వారా మరింత మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు దామోదర్, రమేష్, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోనాలతో కళకళలాడిన కొత్తూరు..

## పోచమ్మ తల్లికి భక్తుల ప్రత్యేక పూజలు




**కొత్తూరు 06 ఆగస్ట్ ( డిడి 9 వార్త ప్రతినిధి ):**

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో గురువారం పోచమ్మ బోనాల మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. చిన్నారులు, మహిళలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబాల సుఖశాంతి, గ్రామాభివృద్ధి కోసం మొక్కులు తీర్చుకొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడగా, సంప్రదాయ బోనాలు, డప్పు వాయిద్యాలు, భక్తి గీతాల మధ్య ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగాయి. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహా గౌడ్, కమ్మరి జనార్ధన్ చారి, మాజీ ఎంపీటీసీలు జంగ గళ్ళ కృష్ణయ్య, బ్యాగరి యాదయ్య, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బండి కృష్ణ, ప్రభాకర్ రెడ్డి, రాజు, రవి నాయక్, శివ చారి, శంకర్ రెడ్డి, వడ్ల బాలరాజ్, బండి శ్రావణ్, మేకల రాఘవేందర్ యాదవ్, అనిల్, కొండారెడ్డి సుమన్, రమేష్‌తో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

# 41వ డివిజన్‌లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

- శ్రీమంతం, అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాల నిర్వహణ
- తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన




**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 06 (డీడీ9 వార్త):**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్‌లో ఉన్న రెండు అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య, ఐసీడీఎస్ సూపర్వైజర్ సరస్వతి హాజరై తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వ్యాక్సిన్ కంటే తల్లిపాలే శ్రేష్ఠమైన రక్షణ అని, శిశువు పుట్టిన వెంటనే వచ్చే మరుపాలు జీవితాంతం అనేక వ్యాధుల నుంచి రక్షించే సహజ టీకాలా పనిచేస్తాయని తెలిపారు. ప్రతి తల్లి తప్పనిసరిగా బిడ్డకు తల్లిపాలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం తల్లులు, బాలింతలకు పోషకాహారం, శిశు సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లులు, ఆర్పీలు స్వర్ణలత, భాగ్యలక్ష్మి , సీపీఐ నాయకుడు నవీన్, అంగన్వాడీ టీచర్లు ఎస్. జయసుధ, కె. అరుణ, ఏఎన్ఎమ్ రాణి, ఆశా వర్కర్ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో ఘనంగా నిర్వహించిన జయశంకర్ సార్ జయంతి వేడుకలు.

- జయశంకర్ సార్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి.
- మణుగూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు.

**మణుగూరు. ఆగస్టు 6 (డి డి 9వార్త)**




తెలంగాణ జాతిపిత ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా గురువారం నాడు మణుగూరు పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వేడుకలను నిర్వహించారు. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో ఉద్యమాలు,పోరాటాల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించి తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేశారని కొనియాడారు.తెలంగాణ జాతిపిత గా పేరుగాంచిన జయశంకర్ సార్ స్వరాష్ట్రం కల సాకారమయ్యేసరికి వారు లేకపోవడం,తెలంగాణ ఫలాలను రాష్ట్ర ప్రజలు అనుభవిస్తున్న తీరును వారు ప్రత్యక్షంగా చూడలేకపోవడం ఎంతో బాధాకరం అని ఆయన అన్నారు.జయశంకర్ సార్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేసినప్పుడే సార్ కి ఘనమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆవుల నరసింహారావు, అక్కి నరసింహారావు,ఎదళ్లపల్లి శారద,కాటిబోయిన సుజాత, తురక రామకోటి, మడి వీరన్న, బుద్దుల ప్రసాద్, లేళ్ళ రామకృష్ణ, నేలపాటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ, గురుకుల వసతి గృహాల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన నిద్ర

**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 06 (డీడీ9 వార్త):**




ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట "నిరసన నిద్ర" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం, జిల్లా అధ్యక్షుడు ఆర్నకొండ సాయి ఆజాద్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, కాస్మోటిక్ ఛార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఫుడ్ పాయిజన్ ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వార్డెన్లు సమయపాలన పాటించేలా పర్యవేక్షించాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రామగిరి రాజ్‌కుమార్, ఆర్నకొండ ఆదిత్య, వెంకటేశ్వర్లు, తడిగొప్పుల సాయి, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# గుంజపడుగులో అయ్యప్ప ధర్మ ప్రచార సభ నూతన బ్రాంచ్ ఏర్పాటు

- ఏకగ్రీవంగా కమిటీ ఎన్నిక
- ధర్మ ప్రచారం, సేవా కార్యక్రమాల విస్తరణకు తీర్మానం

**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 06 (డీడీ9 వార్త):**












అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ (ఏబీఏపీ) ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగులో నూతన బ్రాంచ్ కమిటీని బుధవారం స్థానిక ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో ఘనంగా ఏర్పాటు చేశారు. పి.ఎన్. చారి గురుస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ఏబీఏపీ వాలంటీర్ కమాండంట్ జనగామ తిరుపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయ్యప్ప ధర్మ ప్రచారం, సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని సభ్యులు ప్రకటించారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**కమిటీ పదవులు ఇలా ఉన్నాయి:**

**గౌరవ అధ్యక్షులు:** అందె సదానందం

**అధ్యక్షులు:** పాలోజి నరసింహ చారి (పి.ఎన్. చారి)

**కార్యదర్శి:** దొమ్మేటి నరేష్

**కోశాధికారి:** పిన్న శ్రీనివాస్

**వాలంటీర్ కెప్టెన్:** సాదుల తిరుపతి

**సెంట్రల్ ఎలక్టోరల్ సభ్యుడు:** ఊదరి తిరుపతి

అదేవిధంగా ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు పి.ఎన్. చారి, కార్యదర్శి దొమ్మేటి నరేష్ మాట్లాడుతూ... మండలంలో అయ్యప్ప ధర్మ ప్రచారంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు, పడి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ ఏబీఏపీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ముఖ్య అతిథి జనగామ తిరుపతి మాట్లాడుతూ... సంస్థ లక్ష్యాలు, అయ్యప్ప ధర్మ ప్రచార కార్యక్రమాలను వివరించి, ఈ నెల 9న గోదావరిఖనిలో జరగనున్న జిల్లా స్థాయి సమావేశానికి అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మంథని మండలంలో అయ్యప్ప దీక్షా నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం, గుంజపడుగులో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి కృషి చేయడం వంటి కీలక తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీఏపీ ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీ బ్రాంచ్ అధ్యక్షుడు వేదాంతం శేష కుమార్ గురుస్వామి, గోదావరిఖని బ్రాంచ్ కార్యదర్శి ఆర్.ఎస్. మూర్తితో పాటు స్థానిక అయ్యప్ప స్వాములు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. చివరగా శ్రీ అయ్యప్ప స్వామి, ఆంజనేయస్వామి సాక్షిగా జనగామ తిరుపతి నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి బాధ్యతలు అప్పగించారు.

# కొండాపూర్ చెరువు కట్ట తెగింపు ఘటనపై సీపీ పి. సాయి చైతన్య పరిశీలన

**నిజామాబాద్ ఆగస్ట్ 06( డీడీ వార్త)**



సిరికొండ పోలీసు స్టేషన్ పరిధిలోని కొండాపూర్ గ్రామ శివారులో బుధవారం అర్ధరాత్రి సమయంలో చెరువు కట్టకు భారీగా భంగం కలిగి కట్ట తెగిపోవడంతో చెరువులోని నీరు పూర్తిగా బయటకు వెళ్లిపోయింది. ఈ ఘటనతో పరిసర ప్రాంత ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య సంఘటన స్థలాన్ని సందర్శించి చెరువు కట్ట పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు. చెరువు కట్ట తెగిపోవడానికి గల కారణాలు, నీటి ప్రవాహ దిశ, జరిగిన నష్టం, సమీప గ్రామాలపై ప్రభావం, ప్రజల భద్రతకు తీసుకుంటున్న చర్యలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఘటన అనంతరం పోలీసులు అప్రమత్తమై స్థానిక అధికారులతో సమన్వయం చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రమాదకర ప్రాంతాల వద్ద ప్రజలు సంచరించకుండా తగిన హెచ్చరికలు జారీ చేయాలని, అవసరమైన చోట్ల నిరోధక కంచెలు ఏర్పాటు చేసి పోలీసు పహారా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని చెరువులు, వాగులు, కాలువలు, వరద ప్రవాహాలు ఉన్న ప్రాంతాలకు ప్రజలు వెళ్లరాదని, పిల్లలను నీటి వనరుల వద్దకు పంపవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే సమీప పోలీసులకు లేదా డయల్ 112కు సమాచారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ధర్పల్లి వలయ పరిశీలకుడు బిక్షపతి, సిరికొండ ఉప పరిశీలకుడు జె. రామకృష్ణ, ధర్పల్లి ఉప పరిశీలకుడు జి. సందీప్, గ్రామ సర్పంచ్ మానస శ్రీధర్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష జిల్లా ఆరోగ్య వైద్య అధికారిని డాక్టర్ బి రాజశ్రీ

**నిజామాబాద్, ఆగస్టు 06 (డీడీ 9 వార్త):**

వైద్య ఆరోగ్యశాఖలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను రాష్ట్రస్థాయి ఆన్లైన్ సమావేశం ద్వారా అన్ని జిల్లాల జిల్లా వైద్య ఆరోగ్యాధికారులు, ఉపాధికారులు, కార్యక్రమ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో అందుతున్న సేవలను బలోపేతం చేయాలని, నాణ్యత ప్రమాణాల ప్రకారం గుర్తించబడిన ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆధునికరించాలన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాలను నిర్వహిస్తూ నమూనాల సేకరణ, ఛాతీ చిత్ర పరీక్షలు చేపట్టాలని, అర్హులందరికీ ప్రత్యక్ష నగదు ప్రోత్సాహకాన్ని వారంలోపు అందజేయాలని సూచించారు. రాష్ట్ర నిర్ధారణ కేంద్రాల ద్వారా పరీక్షలను మరింత పెంచాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా వివిధ శాఖల సమన్వయంతో సమావేశాలు నిర్వహించడం, జ్వర సర్వేలు చేపట్టడం, దోమల నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టీకాల ద్వారా నివారించగల వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారిస్తూ అనుమానిత కేసుల నమూనాలు సేకరించి పంపించాలని సూచించారు. మాతా–శిశు ఆరోగ్య సేవల్లో భాగంగా గర్భిణీ స్త్రీలను 12 వారాల్లోపు నమోదు చేయడం, కనీసం నాలుగు సార్లు వైద్య పరీక్షలు నిర్వహించడం, ప్రమాదకర గర్భిణీలను గుర్తించి ప్రసవ ప్రణాళిక రూపొందించాలన్నారు. మాతా, శిశు మరణాలుజరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. టీకాల కార్యక్రమాన్ని వాయిదా వేయకుండా సమయానికి అమలు చేయాలని సూచించారు. జీవనశైలి వ్యాధుల నియంత్రణలో భాగంగా రక్తపోటు, మధుమేహం నిర్ధారణ పరీక్షలను విస్తరించాలని, గుండె సంబంధిత వ్యాధులు, కేన్సర్ నిర్ధారణ పరీక్షలను పూర్తి స్థాయిలో నిర్వహించాలని తెలిపారు. టీకాల ద్వారా వ్యాధులను నివారించడంలో భాగంగా పోలియో, మీజిల్స్ నిర్ధారణకు నమూనాలు పంపించాలని సూచించారు.

# నీకేం కాదని.. మేమున్నామని..

- **తలసేమియాతో పోరాడుతున్న చిన్నారి జాహ్నవికి ఎమ్మెల్యే చేయూత.. రూ.10 వేల ఆర్థిక సహాయం..**

**ఆగస్టు 06.డిడి9 వార్త వెంకటాపురం.**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం బెస్తగూడెం గ్రామానికి చెందిన రాజేష్–మమత దంపతుల కుమార్తె జాహ్నవి తలసేమియా వ్యాధితో బాధపడుతోంది. చిన్నారి చికిత్సకు భారీ మొత్తంలో వైద్య ఖర్చులు అవసరమవుతున్న నేపథ్యంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు స్పందించి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గురువారం వెంకటాపురం స్థానిక విశ్రాంతి గృహం ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాహ్నవి తల్లిదండ్రులకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, బెస్తగూడెం గ్రామ సర్పంచ్ భీమేశ్వరి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మన్యం సునీల్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టెం సాయి, గుండమళ్ల కిరణ్, గ్రామస్తులు



పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారి జాహ్నవి వైద్యం కోసం మరింత మంది దాతలు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి తమకు తోచిన ఆర్థిక సహాయం అందించి బాలిక ప్రాణాలను కాపాడాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు.

## పోలీసుల అప్రమత్తతకు మరో ఉదాహరణ అదృశ్య బాలుడు క్షేమంగా లభ్యం

- **గంటల్లోనే ఆచూకీ కనిపెట్టిన కమ్మర్ పల్లి పోలీసులు,తల్లిదండ్రులకు ఊరట**
- **తప్పిపోయిన బాలుడు సురక్షితంగా తిరిగి ఇంటికి**

**నిజామాబాద్ ఆగస్టు 06( డీడీ 9వార్త )**




కమ్మర్ పల్లి మండల కేంద్రం కు చెందిన టేకు కృష్ణ ప్రసాద్ పదిహేను సంవత్సరాల బాలుడు తన ఇంటి నుండి వెళ్లి తిరిగి రాక పోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వెంటనే తండ్రి సతీష్ కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయగా ఫిర్యాదు అందుకున్న వెంటనే కమ్మర్ పల్లి ఎస్ ఐ సిహెచ్. సతీష్ అప్రమత్తంగా స్పందించి, పోలీసు సిబ్బంది నరేష్, దినేష్, హరీష్‌లతో కలిసి వెంటనే గాలింపు చర్యలు ప్రారంభించారు. సీసీటీవీ కెమెరాల దృశ్యాలను నిశితంగా పరిశీలించి, బాలుడి కదలికలను గుర్తించారు. పోలీసుల చురుకైన చర్యల ఫలితంగా కేవలం కొన్ని గంటల్లోనే బాలుడు ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్నట్లు గుర్తించి, అతన్ని సురక్షితంగా పోలీస్ స్టేషన్‌కు తీసుకు వచ్చారు. అనంతరం బాలుడిని తల్లిదండ్రుల సమక్షంలో సురక్షితంగా అప్పగించారు. ఈ సందర్భంగా బాలుడి తల్లిదండ్రులు స్పందిస్తూ తమ బిడ్డను సురక్షితంగా కనుగొని అప్పగించిన కమ్మర్ పల్లి ఎస్ఐ సతీష్ మరియు పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. స్థానికులు కూడా పోలీసుల సమర్థవం తమైన సేవలను అభినందించారు.

## ఓబీసీ జాతీయ మహాసభల్లో పాల్గొనడానికి ఉత్సాహంగా బయలుదేరిన నిజామాబాద్ బీసీ శ్రేణులు

**జామాబాద్ ఆగస్ట్ 06(డీడీ 9 వార్త)**




మండల్ కమిషన్ సిఫార్సుల అమలు దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఆగస్టు ఏడవ తేదీన దేశవ్యాప్తంగా ఓబీసీ జాతీయ మహాసభలు నిర్వహించడం జరుగు తుందని జిల్లా అధ్యకుడు నరాల సుధాకర్ తెలిపారు . బీసీ వర్గాల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధన ప్రధాన లక్ష్యాలుగా ఈ మహాసభలు ప్రతి యేటా నిర్వహించగా ఈ సంవత్సరం పదకొండవ జాతీయ ఓబీసీ మహాసభలు బెంగళూరులో జరుగనున్నాయి దేశం నలుమూలల నుండి బీసీ శ్రేణులు భారీగా పాల్గొంటుండగా, నిజామాబాద్ జిల్లా నుండి కూడా విశేష సంఖ్యలో ప్రతినిధులు బయలుదేరడం ప్రత్యేకతగా నిలిచింది. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నగర మేయర్ కూరగాయల ఉమా రాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజా రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ పాల్గొని జెండా ఊపి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ వర్గాల ఐక్యత సమాజ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. హక్కుల సాధనలో ఐక్యంగా ముందుకు సాగితేనే సముచిత ఫలితాలు సాధ్యమవు తాయని వారు అభిప్రాయపడ్డారు బెంగళూరులో జరుగుతున్న ఈ మహాస భలకు నిజామాబాద్ జిల్లా నుండి దాదాపు డెబ్బై మంది ప్రతినిధులు బయలుదేరారు. రిజర్వేషన్ల పరిరక్షణ, విద్యా మరియు ఉద్యోగ అవకాశాల విస్తరణ వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బుస్స ఆంజనేయులు, ఆర్టీసీ శ్రీనివాస్, కొయ్యాడ శంకర్, అపర్ణ, చంద్రకాంత్, నరసయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు. బీసీ వర్గాల సాధికారత, సామాజిక సమానత్వం కోసం ఈ మహాసభలు కీలకంగా నిలుస్తాయని పాల్గొన్నవారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఐక్యతతో ముందుకు సాగితే బీసీల భవిష్యత్తు మరింత బలపడుతుందని తెలిపారు.

## శిశు ఆరోగ్యానికి తల్లి పాలే అమృతం గల్ ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్

**నిజామాబాద్ ఆగస్ట్ 06 (డీడీ 9వార్త)**

భీమ్ గల్ మండలం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గోనుగోప్పుల గ్రామంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవ కార్యక్రమంలో ఎంపిడీఓ గంగుల సంతోష్ కుమార్ పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతపై వివరించారు. తల్లిపాలు బిడ్డల ఆరోగ్యానికి అత్యంత అవసరమని, ముఖ్యంగా పుట్టిన వెంటనే ఇచ్చే ముర్రి పాలు బిడ్డకు రోగ నిరోధక శక్తిని పెంచడంతో పాటు బరువు పెరుగుదలకు దోహదం చేస్తాయని బిడ్డ మానసిక, శారీరక ఎదుగుదలకు తల్లిపాలు కీలకమని, అవి సులభంగా జీర్ణమవు తాయని మొదటి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లులకు కూడా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధుల నుండి రక్షణ కలు గుతుందని తెలిపారు ఈ సందర్భంగా సెక్టార్ పరిధిలో గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమం, అలాగే ఆరు నెలలు దాటిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం తహసీల్దార్ కిరణ్ కుమార్‌తో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో




తహసీల్దార్ కిరణ్ కుమార్, గ్రామ సర్పంచ్ చరణ్ గౌడ్, సీడీపీవో జ్ఞానేశ్వరి, ఏసీడీపీవో జ్యోతి, సూపర్వైజర్ శారద, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## నిజామాబాద్ సీపీ కార్యాలయం లో ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి వేడుకలు

**నిజామాబాద్ ఆగస్ట్ 06 (డీడీ9 వార్త )**

నిజామాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు అదనపు పోలీసు కమిషనర్ ఎన్. శుభం ప్రకాశ్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు పోలీసు కమిషనర్ మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ 1934 ఆగస్టు 6న వరంగల్ జిల్లా ఆత్మకూర్ మండలం అక్కంపేట గ్రామంలో జన్మించారని తెలిపారు. 1952లో ముల్కీ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, 1954లో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్ ముందు




తెలంగాణ సమస్యలను ధైర్యంగా ప్రతిపాదించారని గుర్తు చేశారు. అనంతరం కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకుల పతిగా సేవలందించి, తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శ కుడిగా నిలిచారని వివరించారు. “తెలంగాణ నా కల” అని పదేపదే చెప్పిన మహనీయుడిగా జయశంకర్‌ను స్మరించు కోవాలని పేర్కొన్నారు. బంగారు తెలంగాణ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, భావితరాల కోసం బాధ్యతతో ముందుకు సాగాలని పోలీసు సిబ్బందికి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ సహాయ కమిషనర్ నరేందర్, ఆర్.ఆర్ సహాయ కమిషనర్ శ్రీరాములు, ప్రత్యేక శాఖ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, కార్యాలయ అధికారి ఆసియా బేగం, కార్యాలయ అధికారి శంకర్, రిజర్వు ఇన్స్పెక్టర్లు ధరణి కుమార్, శేఖర్ బాబు ఎంవిటిఓ సతీష్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పోలీసు కార్యాలయం సిబ్బంది, సీసీఆర్‌బీ, సీసీబీ, ఐటీ కోర్, పోలీసు నియంత్రణ గది, కేంద్ర ఫిర్యాదు విభాగం, భరోసా కేంద్ర సిబ్బంది కార్యక్రమంలో హాజరయ్యారు.

## ఇబ్రహీంపూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా మేడిపల్లి నరేష్ ఎన్నిక



**జనగామ ఆగస్టు 6(డిడి 9 వార్త)బ్యూరో**

స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఆదేశాల మేరకు, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, రఘునాథపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రఘునా థపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా మేడిపల్లి నరేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీని ప్రకటించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోకల శ్రీనివాస్, ఉప సర్పంచ్ చింత నరేష్, ఉప ఆధ్యక్షులు మాటూరు పోషెట్టి, చింత సంపత్, ప్రధాన కార్యదర్శి జోగు శ్రీధర్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్యార నరసింగరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి: బీజేవైఎం



**కామారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 06(డిడి9 వార్త):**

తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) బిచ్కుంద మండలం డిమాండ్ చేసింది.బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర పిలుపు మేరకు గురువారం బిచ్కుంద మండల కేంద్రంలో ఫీజుల బకాయి... బీజేపీ లడాయి పోస్టర్లను ఆవిష్క రించారు.ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఇంకా అందలేదని, సుమారు రూ.15 వేల కోట్ల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు.ఇంజినీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని బీజేవైఎం నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యువమోర్చా మాజీ మండల అధ్యక్షుడు బుడాల గంగరాజు, బీజేపీ మండల అధ్యక్షుడు షట్పల్లి విష్ణు, జిల్లా బీజేపీ కౌన్సిలర్ నెంబర్ శివాజీ పటేల్, యువమోర్చా నాయకుడు లక్ష్మణ్ చారి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు వేగం బషీరాబాద్ లో ఎంపీడీఓ సదాశివం పర్యవేక్షణ



**నిజామాబాద్, ఆగస్ట్ 06 (డీడీ 9 వార్త )**

కమ్మర్ పల్లి మండలం బషీరాబాద్ గ్రామం లో ఇంచార్జ్ ఎంపీడీఓ సదాశివం సందర్శించారు ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీ లించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని నిర్వాహ కులతో సమావేశం నిర్వహించి స్పష్టమైన సూచనలు ఇచ్చారు. అలాగే మహిళా భవన్ నిర్మాణ పనులను పరిశీలించి, పనులు ఆలస్యం కాకుండా వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం గ్రామ నర్సరీలో చెట్ల పెంపకం, సంరక్షణ పనులను పరిశీలించి, మరింత శ్రద్ధతో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైకని జమున మహేష్, ఉప సర్పంచ్ చిలువేరి భూమేష్, గ్రామ కార్యదర్శి నవీన్ గౌడ్ మరియు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

The imprint line should be printed legibly as Printed by Published by BATHULA KUMARA RAJA on behalf of GARUDA, printes at and published at H.No 2-86/1 PLOT NO. 26-SP, SY NO 420 sager highway, ragannaguda village, abdullapur mandal RANGAREDDY , TELANGANA- 502518